PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...




ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 13, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, మంగళవారం - 03 - మార్చి - 2026 , వెల రూ.5/-

# ప్రజల్లో 90 శాతం సంతృప్తి ఉండాల్సిందే

## ప్రజల్లో ప్రభుత్వ పనితీరుపై 80-90 శాతం సంతృప్తి ఉండాలి

- ★దీపం పథకం గ్యాస్ డెలివరీకి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు
- ★రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లలో టాయిలెట్స్ మరమ్మతులకు ఆదేశం
- ★బాణసంచా ప్రమాదాల నివారణపై శివకాశీ వెళ్లి అధ్యయనం చేయాలని సూచన
- ★రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతికి తావులేని అధికారులకే బాధ్యతలు



అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, వివిధ శాఖల పనితీరుపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ నెల నుంచి ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి కనీసం 80 నుంచి 90 శాతానికి తగ్గకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వహించకూడదని సీఎం హెచ్చరించారు. మిగతా..2లో

## డీఎంకే తరపున రోజా ప్రచారం..

### చంద్రబాబుపై విమర్శలు


2లో

- స్టాలిన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రోజా
- డీఎంకే పాలనపై ప్రశంసల జల్లు
- స్టాలిన్‌ను మళ్లీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఓటర్లకు పిలుపు



### గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను

## సురక్షితంగా తీసుకురావాలి

- యుద్ధ వాతావరణం కారణంగా వేలాది మంది ఆందోళన
- విమాన సర్వీసుల రద్దుతో ఎక్కడికక్కడ నిలిచిపోయిన ప్రయాణికులు
- కేంద్రంతో సమన్వయం చేసుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచన
- బాధితుల కోసం కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేయాలి

అమరావతి: మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా మిగతా..2లో


2లో

## పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24X7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది
- 3 ప్రస్తుతం ఇరాన్, గల్ఫ్ తదితర ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు.

# పార్టీని బలోపేతం చేయడానికి సమర్థవంతంగా పనిచేయాలి

## ఏపీ, తెలంగాణ కాంగ్రెస్ నేతలతో రాహుల్ గాంధీ సమావేశం

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీఏసీల సంయుక్త భేటీకి రాహుల్ గాంధీ
- డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరంలో పాల్గొని దిశానిర్దేశం
- తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాల ఎన్నికలపై ప్రధానంగా చర్చ
- అభ్యర్థుల ఎంపికపై కసరత్తు.. రేసులో పలువురు సీనియర్ నేతలు
- రెండు సీట్లు గెలుచుకోవడంపై ధీమాతో ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం



ఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించారు. తెలంగాణ, ఏపీ కాంగ్రెస్ పార్టీల రాజకీయ వ్యవహారాల కమిటీల (పీఏసీ) సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వికారాబాద్‌లోని ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఈ సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత బలోపేతం, ముఖ్యంగా తెలంగాణలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలపై ఈ పర్యటనలో ప్రధానంగా చర్చలు జరిగాయి. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మిగతా..2లో

# పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం

### కాంగ్రెస్ సర్కార్‌కు బండి సంజయ్ వార్నింగ్


2లో

- గాంధీ విగ్రహం పేరుతో పేదల ఇళ్లు కూల్చివేస్తున్నారన్న బండి సంజయ్
- తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను కూల్చివేస్తామని హెచ్చరిక
- మూటల కోసమే రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చారని విమర్శ

### పాకిస్థాన్ కీలక సైనిక స్థావరాలపై

## ఆఫ్ఘనిస్థాన్ వైమానిక దాడులు


2లో


ఆపరేషన్ సిందూర్ సమయంలో ధ్వంసమైన నూర్ ఖాన్ వైమానిక స్థావరంపై కూడా ఆఫ్ఘన్ దాడి

క్వెట్టా, ఖైబర్ పఖ్తుంఖ్వాలోని కీలక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడి

# తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం..

### ఈసారి ఎండలు మామూలుగా ఉండవు!

- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ
- సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం
- తమిళనాడులోనూ మూడు నెలల పాటు ఎండల తీవ్రత



అమరావతి/హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఏడాది మార్చి నుంచి మే నెల వరకు (ఎంఏఎం సీజన్... మార్చి-ఏప్రిల్-మే) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అత్యధికంగా ఉండనుందని స్పష్టం చేసింది. మిగతా..2లో

## ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయంపై దాడి చేశాం...

- దాడి తర్వాత నెతన్యాహు పరిస్థితి ఏమిటన్నది తెలియదు: ఇరాన్ సంచలన ప్రకటన
- నెతన్యాహు కార్యాలయంపై ఖైబర్ క్షిపణులతో దాడి చేశామన్న ఇరాన్
- దాడి తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని పరిస్థితిపై సస్పెన్స్
- అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగానే విరుచుకుపడుతున్నామన్న ఐఆర్‌జీసీ
- గల్ఫ్ దేశాల్లోనూ దాడుల మోత.. 555కు చేరిన ఇరాన్ మృతుల సంఖ్య



ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు మరింత ముదురుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న భీకర పోరు సోమవారం నాటికి మూడో రోజుకు చేరుకోగా, పరిస్థితి ఊహించని మలుపులు తిరుగుతోంది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి మిగతా..2లో

# పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఆందోళన

- ❖భారత్ ఎప్పుడూ శాంతికి కట్టుబడి ఉంటుందన్న మోదీ
- ❖దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలనేది మన దేశ విధానమని వ్యాఖ్య
- ❖పశ్చిమాసియా దేశాలలో ఉన్న మన పౌరుల భద్రతపై కేంద్ర అప్రమత్తంగా ఉందన్న ప్రధాని



డిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో కెనడా ప్రధాని మార్క్ కార్నీతో జరిపిన ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన ఉమ్మడి మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎప్పుడూ శాంతి, స్థిరత్వానికి కట్టుబడి ఉంటుందని, ఎలాంటి వివాదాలకైనా దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలన్నది మిగతా..2లో

## అతిపెద్ద సౌదీ ఆయిల్ రిఫైనరీపై దాడి..

### ప్రపంచ వ్యాప్తంగా పెట్రోలియం ధరలు పెరిగే అవకాశం


2లో

- ఆరాంకో చమురుశుద్ధి కర్మాగారంపై ఇరాన్ దాడి
- దాడి కారణంగా కార్యకలాపాలను తాత్కాలికంగా ఆపేసిన అరాంకో
- 13 శాతం పెరిగిన బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర

## ప్లాన్ మార్చిన ఇరాన్...

### గల్ఫ్ దేశాల నగరాల్లో బాంబుల మోత


2లో

- దుబాయ్ సహా గల్ఫ్ ప్రధాన నగరాల్లో పేలుళ్ల శబ్దాలు
- ఇప్పటిదాకా సైనిక స్థావరాలపై దాడుల చేసిన ఇరాన్

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## అతిపెద్ద సౌదీ ఆయిల్ రిఫైనరీపై దాడి..
## ప్రపంచ వ్యాప్తంగా పెట్రోలియం ధరలు పెరిగే అవకాశం

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం భీకర రూపం దాల్చింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ తన క్షిపణి, డ్రోన్ దాడులతో గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. ఈ ఉదయం సౌదీ అరాంకోకు చెందిన అతిపెద్ద చమురుశుద్ధి కర్మాగారం 'రాస్ తనూరా'పై ఇరాన్ డ్రోన్లతో దాడి చేయడంతో సౌదీ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ దాడి కారణంగా సౌదీ అరాంకో తన కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేసింది. సౌదీ రక్షణ శాఖ ఈ డ్రోన్లను అడ్డుకున్నట్లు ప్రకటించినప్పటికీ, ప్లాంట్ వద్ద అగ్నిప్రమాదం సంభవించినట్లు అంతర్జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. కేవలం సౌదీ అరేబియానే కాకుండా యూఏఈ, ఖతార్, కువైట్, బహ్రెయిన్ వంటి దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకుని ఇరాన్ క్షిపణి దాడులను ముమ్మరం చేసింది. ఈ దాడుల ప్రభావం అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై తీవ్రంగా పడింది. ప్రపంచ చమురు సరఫరాలో 20 శాతం వాటా కలిగిన 'హోర్ముజ్ జలసంధి' గుండా నౌకల రాకపోకలు దాదాపుగా నిలిచిపోయాయి. భద్రతా కారణాల దృష్ట్యా షిప్పింగ్ కంపెనీలు తమ సేవలను నిలిపివేయడంతో ప్రపంచవ్యాప్తంగా చమురు కొరత ఏర్పడే ప్రమాదం కనిపిస్తోంది. దీని ప్రభావంతో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర ఒక్కసారిగా 13 శాతం పెరిగి బ్యారెల్‌కు 80 డాలర్లకు చేరుకుంది. ఒకవేళ ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే చమురు ధర 100 డాలర్లను దాటవచ్చని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉంటే, ఇరాన్ దాడులను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది. తమ భూభాగాన్ని లేదా గగనతలాన్ని ఇరాన్ పై దాడులకు అనుమతించేది లేదని తాము అమెరికా, ఇజ్రాయెల్ లకు స్పష్టం చేసినప్పటికీ... తమపై ఇరాన్ దాడులకు దిగిందని సౌదీ అసహనం వ్యక్తం చేసింది. ఈ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇరాన్ రాయబారికి సమన్లు జారీ చేసింది.

## ప్లాన్ మార్చిన ఇరాన్...
## గల్ఫ్ దేశాల నగరాల్లో బాంబుల మోత

ఢిల్లీ: గల్ఫ్ దేశాల్లో సోమవారం ఉదయం భయానక వాతావరణం నెలకొంది. దుబాయ్, అబుదాబి, దోహాతో పాటు పలు ప్రధాన నగరాల్లో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాన్ తన పొరుగు దేశాలపై దాడులను తీవ్రతరం చేయడంతో గల్ఫ్ ప్రాంతం ఉలిక్కిపడింది. ఇప్పటివరకు సైనిక స్థావరాలపై దాడులకే పరిమితమైన ఇరాన్... ఇప్పుడు వ్యూహం మార్చింది. తాజాగా పౌర నివాసాలు, విమానాశ్రయాలు, షాపింగ్ మాల్స్ పై దాడులు చేస్తుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య పరస్పర దాడులు కొనసాగుతుండగా, ఇరాన్ తన దాడులను ముమ్మరం చేయడం యుద్ధ మేఘాలను మరింత ముదురుస్తోంది. బహ్రెయిన్‌లో రాత్రిపూట భారీ శబ్దాలు, సైరన్ల మోతతో ప్రజలు నిద్రలేచారు. ఇక్కడ ఉన్న అమెరికా నేవీ ఫిఫ్త్ ఫ్లీట్ హెడ్ క్వార్టర్స్‌ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ తొలుత దాడులు ప్రారంభించినట్లు కనిపించినా, ఆ తర్వాత లక్ష్యాలను మార్చుకుంది. గల్ఫ్ దేశాల సంపదకు చిహ్నాలుగా ఉన్న ఎత్తైన నివాస భవనాలు, లగ్జరీ హోటళ్లు, ఆధునిక విమానాశ్రయ టెర్మినల్స్‌పై కూడా ఇరాన్ దాడులకు తెగబడింది. ఈ దాడులను తిప్పికొట్టేందుకు ఆయా దేశాల ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. కువైట్‌లోని అమెరికా వైమానిక స్థావరం సమీపంలో ఒక యుద్ధ విమానం కూలిపోయినట్లు సిఎన్ఎన్ జియోలొకేట్ చేసిన వీడియో ద్వారా వెల్లడైంది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా తమ భూభాగంపై చేసిన దాడులకు ప్రతీకారంగా ఇరాన్ ఈ దాడులను ముమ్మరం చేసింది. వాషింగ్టన్‌తో తాము ఎలాంటి చర్చలు జరపబోమని ఇరాన్ సీనియర్ అధికారి ఒకరు స్పష్టం చేశారు. మరోవైపు, కువైట్‌లో ముగ్గురు అమెరికా సైనికులు మరణించిన నేపథ్యంలో, మరింత ప్రాణనష్టం సంభవించే అవకాశాలున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రక్షణ మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. ఆదివారం ఒక్కరోజే తాము 165 బాలిస్టిక్ క్షిపణులు, రెండు క్రూయిజ్ మిసైళ్లు, 541 ఇరాన్ డ్రోన్లను అడ్డుకున్నట్లు తెలిపింది. అయినప్పటికీ, పేలుళ్ల ధాటికి ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. సౌదీ అరేబియా, ఒమన్ దేశాలపై ప్రభావం కొంత తక్కువగా ఉంది. ఒమన్‌లోని దుక్మ్ వాణిజ్య నౌకాశ్రయంపై డ్రోన్ దాడి జరగగా, సౌదీ అరేబియాలోని రియాద్, తూర్పు ప్రావిన్స్‌ల వైపు వచ్చిన దాడులను విజయవంతంగా అడ్డుకున్నట్లు అక్కడి అధికారులు తెలిపారు. 2019లో సౌదీ ఆరామ్‌కోపై జరిగిన దాడుల కంటే ప్రస్తుత దాడుల తీవ్రత, సమన్వయం చాలా ప్రమాదకర స్థాయిలో ఉండటం గల్ఫ్ ప్రాంత భవిష్యత్తుపై ఆందోళన రేకెత్తిస్తోంది.

## పాకిస్థాన్ కీలక సైనిక స్థావరాలపై
## ఆఫ్ఘనిస్థాన్ వైమానిక దాడులు

ఢిల్లీ: పాకిస్థాన్‌లోని కీలక సైనిక స్థావరాలపై తమ వైమానిక దళం దాడులు నిర్వహించిందని ఆఫ్ఘనిస్థాన్ రక్షణ శాఖ ప్రకటించింది. భారతదేశం ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పుడు రావల్పిండిలోని నూర్ ఖాన్ వైమానిక స్థావరం ధ్వంసమైంది. దీనిని పాకిస్థాన్ రిపేర్ చేసుకుంటోంది. ఇప్పుడు ఆఫ్ఘనిస్థాన్ ఆ విమానాశ్రయాన్ని కూడా లక్ష్యంగా చేసుకుంది. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య గత కొన్నిరోజులుగా ఉద్రిక్తతలు కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాక్ కీలక సైనిక స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఆఫ్ఘనిస్థాన్ వెల్లడించింది. నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో పాటు క్వెట్టాలోని 12వ కార్ప్స్ ప్రధాన కార్యాలయం, ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పలు కీలకమైన పాక్ సైనిక స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. తమ దేశంలోని వివిధ ప్రాంతాలపై పాకిస్థాన్ వైమానిక దాడులు నిర్వహించిందని ఆందోళన వ్యక్తం చేసింది. పాకిస్థాన్ సైనిక చొరబాట్లకు ప్రతీకారంగా ఈ దాడులు నిర్వహించినట్లు ఆఫ్ఘనిస్థాన్ రక్షణ శాఖ ప్రకటించింది. తాము చేసిన దాడిలో నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో పాటు పలు సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయని తెలిపింది. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్‌లోని జలాలాబాద్‌లో పాకిస్థాన్ యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు తాలిబన్లు తెలిపారు. విమాన పైలట్ తమ అదుపులో ఉన్నట్లు వెల్లడించింది.

## పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో
## న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో
## 24X7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు

హైదరాబాద్: పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ పౌరుల కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24×7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 3 న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో ఇప్పటికే నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను అంచనా వేస్తున్నారు. 3 ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రభుత్వం న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. 3 ప్రస్తుతం ఇరాన్, గల్ఫ్ తదితర ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు.

3 24×7 కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు:
(న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి పనిచేస్తుంది), ÷శ్రీమతి వందన బరువా : +91 9871999044
÷శ్రీ సీహెచ్. చక్రవర్తి : +91 9958322143
÷శ్రీ జావేద్ హుస్సేన్ : 9910014749
÷శ్రీ రక్షిత్ నాయక్ : +91 9643723157

3 మధ్యప్రాచ్య ప్రాంత పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయంపై దాడి చేశాం...

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఆశ్చర్యకరమైన రీతిలో క్షిపణి దాడి చేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) సంచలన ప్రకటన చేసింది. ఈ దాడిలో అత్యంత శక్తివంతమైన 'ఖైబర్' మిస్సైళ్లను వినియోగించినట్లు ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. నెతన్యాహు కార్యాలయంతో పాటు ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ కమాండర్ హెడ్‌క్వార్టర్స్‌ను కూడా తాము టార్గెట్ చేశామని, ఈ దాడి తర్వాత నెతన్యాహు పరిస్థితి ఏంటన్నది తెలియదని ఐఆర్జీసీ పేర్కొంది. ఈ ప్రకటన అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. తమ ప్రకటనలో ఇజ్రాయెల్ ప్రధానిని 'క్రిమినల్'గా అభివర్ణిస్తూ, జియోనిస్ట్ పాలన అంతమే తమ లక్ష్యమని ఇరాన్ ఆర్మీ స్పష్టం చేసింది. గత శనివారం అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన భారీ వైమానిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో రగిలిపోతున్న ఇరాన్, దీనికి ప్రతీకారంగానే తాము ఈ విధ్వంసకర దాడులకు దిగుతున్నట్లు ప్రకటించింది. అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల వల్ల ఇరాన్‌లో ఇప్పటివరకు 555 మంది మరణించినట్లు ఇరానియన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ గణాంకాలను విడుదల చేసింది. ఇది ఇరాన్ చరిత్రలోనే అతిపెద్ద విషాదంగా మారడంతో, ఆ దేశం ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. తాజా దాడుల్లో తెల్ అవీవ్‌లోని ప్రధాని కార్యాలయంతో పాటు హైఫాలోని కీలక భద్రతా, సైనిక కేంద్రాలు, తూర్పు జెరూసలెంపై కూడా ఇరాన్ క్షిపణులు దూసుకొచ్చాయి. జెరూసలెం పరిసరాల్లో భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు ఏఎఫ్‌పీ (ఏఎఫ్ పీ) జర్నలిస్టులు రిపోర్ట్ చేశారు. అయితే, ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) మాత్రం ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామని ప్రకటించింది. ఇరాన్ నుంచి వచ్చిన క్షిపణులను తమ ఐరన్ డోమ్, ఇతర రక్షణ వ్యవస్థలు గాల్లోనే అడ్డుకున్నాయని, ఈ దాడుల్లో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని ఇజ్రాయెల్ వర్గాలు తెలిపాయి. ఈ యుద్ధం ఇప్పుడు కేవలం ఇరు దేశాలకే పరిమితం కాకుండా గల్ఫ్ ప్రాంతం మొత్తానికి విస్తరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్ల కారణంగా దుబాయ్, అబుధాబీ, దోహా, మనామా వంటి ప్రముఖ నగరాల్లో పేలుళ్లు సంభవించాయి. కువైట్‌లోని అమెరికన్ ఎంబసీ సమీపంలో దట్టమైన నల్లటి పొగలు ఎగిసిపడగా, అమెరికన్ యుద్ధ విమానాలు కూలినట్లు, అయితే సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు సమాచారం అందుతోంది. గల్ఫ్ ప్రాంతంలో జరిగిన ఇరాన్ దాడుల్లో ఐదుగురు మరణించారు. అటు లెబనాన్ సరిహద్దుల నుంచి హిజ్బుల్లా కూడా రాకెట్లతో విరుచుకుపడుతుండటంతో, ఇజ్రాయెల్ బెయిరూట్ దక్షిణ ప్రాంతాలపై ప్రతిదాడులు చేస్తోంది. పరిస్థితి చేయిదాటుతుండటంతో అంతర్జాతీయ సమాజం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లీయెన్ ఇరాన్ దాడులను "అసాధారణమైన, విచక్షణారహితమైనవి" అని తీవ్రంగా ఖండించారు. ప్రాంతీయ స్థిరత్వం కోసం తక్షణం డీ-ఎస్కలేషన్ (ఉద్రిక్తతల తగ్గింపు) చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఏది ఏమైనా, ఖమేనీ మరణం తర్వాత మధ్యప్రాచ్యంలో మొదలైన ఈ యుద్ధం ఎటు దారితీస్తుందోనని ప్రపంచ దేశాలు భయపడుతున్నాయి.

# పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం
### కాంగ్రెస్ సర్కార్‌కు బండి సంజయ్ వార్నింగ్

హైదరాబాద్: మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం పేదల ఇళ్లను కూల్చివేయడంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ సాకుతో సామాన్యుల ఇళ్లను కూలిస్తే, తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తామని హెచ్చరించారు. గాంధీ విగ్రహం ఏర్పాటు చేసే సాకుతో వందలాది కుటుంబాలను రోడ్డున పడేయడం గాంధీ సిద్ధాంతాలకే విరుద్ధమని మండిపడ్డారు. గతంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన కాలేజీల కూల్చివేత విషయంలో విద్యార్థుల పరీక్షలను సాకుగా చూపిన ప్రభుత్వం... ఇప్పుడు ఖమ్మంలో కూల్చివేతలు చేస్తున్నప్పుడు ఇంటర్ విద్యార్థుల పరీక్షలు, భవిష్యత్తు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఒవైసీని ప్రసన్నం చేసుకోవడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని బండి సంజయ్ ఆరోపించారు. హిందువులను జైల్లో వేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, దీనికి ప్రజలంతా ఏకమై బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ నేతలు తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులు బయట తిరగలేరని, ఇప్పటికే ఆ పార్టీలో అంతర్యుద్ధం మొదలైందని ఎద్దేవా చేశారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ... ఆయన కేవలం 'మూటల' కోసమే రాష్ట్రానికి వచ్చారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాలన గాలికి వదిలేసి, ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తూ రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పేదల పక్షాన బీజేపీ పోరాటం ఆగదని, అవసరమైతే బుల్డోజర్లతోనే సమాధానం చెబుతామని బండి సంజయ్ అన్నారు.

## ప్రజల్లో 90 శాతం సంతృప్తి ఉండాల్సిందే

మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో ఇంకా లోటుపాట్లు ఉన్న 'స్వర్ణ' గ్రామాలు, వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అట్టడుగు స్థానంలో ఉన్న ప్రాంతాల్లో కూడా పంపిణీ సమర్థంగా జరగాలన్నారు. అలాగే, దీపం పథకం కింద అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీకి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజారవాణాపై సమీక్షిస్తూ.. ఆర్టీసీ బస్సు సర్వీసులు బాగానే ఉన్నప్పటికీ, బస్టాండ్లలో మౌలిక వసతులు అంతంతమాత్రంగానే ఉన్నాయని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పుంగనూరు, వెంకటగిరి, పెనుకొండ, ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, శ్రీకాళహస్తి బస్టాండ్లలో తాగునీరు, టాయిలెట్స్, ఫ్యాన్స్, సీటింగ్ ఏర్పాట్లపై ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించారు. ప్రయాణికుడు బస్టాండ్‌కు వచ్చిన దగ్గరి నుంచి గమ్యస్థానం చేరేవరకూ ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలని, రాష్ట్రంలోని అన్ని బస్టాండ్లలో టాయిలెట్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరుస ప్రమాదాల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలో తెలుసుకునేందుకు తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖ పనితీరుపై చర్చిస్తూ... స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలపై ప్రజల్లో సంతృప్తి ఉందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయతీ కలిగిన అధికారులకే బాధ్యతలు ఇవ్వాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి 'వాట్సాప్ మనమిత్ర' సేవలను నూటికి నూరు శాతం వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని శాఖల పనితీరు మెరుగుపరుచుకునేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## పార్టీని బలోపేతం చేయడానికి సమర్థవంతంగా పనిచేయాలి

మొదటి పేజి తరువాయి

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కలిసి శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం రేవంత్‌తో కలిసి ఆయన వికారాబాద్‌కు బయలుదేరారు. వికారాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాహుల్‌కు స్వాగతం పలికారు. పీఏసీ సమావేశం అనంతరం రాహుల్ గాంధీ అనంతగిరి హిల్స్‌లోని హరిత రిసార్ట్‌కు వెళ్లారు. అక్కడ తెలంగాణ, ఏపీకి చెందిన నూతన డీసీసీ అధ్యక్షుల కోసం ఏర్పాటు చేసిన 10 రోజుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించి, పార్టీని బలోపేతం చేయడానికి సమర్థవంతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల ఎన్నికలపై రాహుల్ గాంధీ రాష్ట్ర నాయకత్వంతో చర్చించారు. ఈ నెల 16న ఎన్నికలు జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు 5 చివరి తేదీ. కాంగ్రెస్ సీనియర్ నేతలు శ్యామ్ మోహన్ అనంతుల, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వి. హనుమంతరావు, ప్రణాళికా సంఘం ఛైర్మన్ జి. చిన్నారెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి తదితరులు రాజ్యసభ టికెట్లను ఆశిస్తున్నారు. ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డి పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియనుంది. 119 మంది సభ్యులున్న అసెంబ్లీలో కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు, మిత్రపక్షం సీపీఐకి ఒకరు, స్నేహపూర్వక పార్టీ ఎంఐఎంకు ఏడుగురు సభ్యుల మద్దతు ఉండటంతో రెండు స్థానాలనూ సునాయాసంగా గెలుచుకునే అవకాశం ఉంది. సింఘ్వీని మళ్లీ నామినేట్ చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అభ్యర్థులపై అధికారిక ప్రకటన ఈ నెల 4న వెలువడే అవకాశం ఉంది.

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను సురక్షితంగా తీసుకురావాలి

మొదటి పేజి తరువాయి

అమరావతి: మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వాన్ని కోరారు. గల్ఫ్ దేశాల్లో ఏపీకి చెందిన వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల వారి భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. అక్కడ అనిశ్చితి నెలకొనడంతో పాటు పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు కారణంగా చాలామంది ఎక్కడికక్కడ చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరిపి, ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా తెలుగు వారందరినీ వెనక్కి రప్పించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, అక్కడి వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు వారి కుటుంబ సభ్యులకు తెలియజేసేందుకు రాష్ట్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నెంబర్లను అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రవాసాంధ్రుల భద్రత, వారి సురక్షిత ప్రయాణం ప్రభుత్వ బాధ్యతని, ఈ సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి సత్వరమే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డీఎంకే తరపున రోజా ప్రచారం..
### చంద్రబాబుపై విమర్శలు

అమరావతి: తమిళనాడు శాసనసభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. అన్ని రాజకీయ పార్టీలు ప్రచారంలో తలమునకలయ్యాయి. ఈ నేపథ్యంలో, తమిళ రాజకీయాల్లో వైసీపీ ఫైర్‌బ్రాండ్, మాజీ మంత్రి ఆర్కే రోజా సందడి చేశారు. ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ పుట్టినరోజు (మార్చి 1) వేడుకల్లో పాల్గొన్న ఆమె, రాబోయే ఎన్నికల్లో డీఎంకేకు మద్దతుగా తన గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా స్టాలిన్ అందిస్తున్న అద్భుతమైన సంక్షేమ పథకాలను రోజా ఆకాశానికెత్తారు. ముఖ్యంగా తమిళనాడులో మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రతినెలా వారి ఖాతాల్లో నేరుగా వెయ్యి రూపాయలు జమ చేయడం వంటి పథకాలు మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఇదే తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీలో మహిళలకు నేరుగా నగదు అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని రోజా వ్యాఖ్యానించారు. ఇటీవల మహిళల ఖాతాల్లో ఒకేసారి ఐదు వేల రూపాయలు జమ చేయడంతో విపక్ష నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని తాను పూర్తిస్థాయిలో సమర్థిస్తున్నానని, దీనివల్ల కూలి పనులకు వెళ్లే పేద మహిళలకు, విద్యార్థులకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇంతటి గొప్ప మనసున్న నాయకుడిని తమిళ ప్రజలు భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించుకోవాలని, సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధికి ప్రతిఫలంగా స్టాలిన్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒకవైపు ఏపీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే, తమిళ గడ్డపై డీఎంకే తరపున రోజా గళం విప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఆందోళన

మొదటి పేజి తరువాయి

మన దేశ చిరకాల విధానమని ఆయన గుర్తుచేశారు. యుద్ధం ఏ సమస్యకు పరిష్కారం కాదని, ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో సంయమనం పాటించాలని కోరారు. ముఖ్యంగా పశ్చిమాసియా దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా ఉందని మోదీ తెలిపారు. అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, భారత పౌరుల క్షేమం కోసం ఆయా దేశాల ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.

## తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం..

మొదటి పేజి తరువాయి

సాధారణంగా వేసవిలో ఉండే ఉష్ణోగ్రతల కంటే ఈసారి పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని, ముఖ్యంగా వడగాల్పుల రోజులు గణనీయంగా పెరుగుతాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 2001 తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదు కావడం, చలి తీవ్రత తక్కువగా ఉండటం రాబోయే కఠిన వేసవికి సంకేతాలని అధికారులు విశ్లేషిస్తున్నారు.

తెలంగాణ, ఏపీల్లో పరిస్థితి ఇలా.. ఈ వేసవిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వడగాల్పులు వీచే రోజుల సంఖ్య 3 నుంచి 15 రోజుల వరకు, కొన్ని ప్రాంతాల్లో అంతకంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణలోని ఉత్తర జిల్లాలపై సూర్యుడు నిప్పులు చెరిగే ప్రమాదం ఉంది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, సిద్దిపేట్, హనుమకొండ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల పైనే నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎన్సో న్యూట్రల్ పరిస్థితులు ఏర్పడుతుండటంతో వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

ఆరోగ్య భద్రత ముఖ్యం

తీవ్రమైన ఎండల కారణంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు బయట తిరగడం తగ్గించుకోవాలని ఐఎండీ సూచించింది. పెరిగే ఉష్ణోగ్రతలు ప్రజల ఆరోగ్యంపైనే కాకుండా నీటి వనరులు, విద్యుత్ డిమాండ్‌పైనా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక సంస్థలు నీటి ఎద్దడి తలెత్తకుండా, వడదెబ్బ మరణాలు సంభవించకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు పొరుగున ఉన్న తమిళనాడులోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. అక్కడ కూడా మార్చి నుంచి మే వరకు మూడు నెలల పాటు తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా ఆ రాష్ట్ర ఉత్తర జిల్లాల్లో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు కానున్నాయి. అయితే, కోమరిన్ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో పశ్చిమ కనుమల ప్రాంతాల్లోని జిల్లాల్లో మాత్రం రాబోయే రెండు నుంచి ఐదు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇది స్థానికులకు కాస్త ఉపశమనం కలిగించవచ్చని వాతావరణ కేంద్రం పేర్కొంది. మిగిలిన ప్రాంతాల్లో మాత్రం పొడి వాతావరణంతో పాటు, చెన్నై వంటి నగరాల్లో ఉదయం వేళల్లో పొగమంచు కనిపించే అవకాశం ఉంది.

## రాహుల్ జీ .. 2 లక్షల ఉద్యోగాలేవి?.. నిలదీసిన కవిత

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమం కోసం రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తున్న సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ ఆమె ట్వీట్ చేశారు. "రాహుల్ గాంధీ జీ.. దో లాక్ నౌకరీ దో" అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయిందని కవిత విమర్శించారు. "మీ హామీని నమ్మి శిక్ష అనుభవిస్తున్న మా నిరుద్యోగుల గోడు మీకు పట్టదా?" అని ఆమె రాహుల్‌ను సూటిగా ప్రశ్నించారు. పార్టీని గద్దెనెక్కించడానికి నిచ్చెనమెట్లుగా నిలిచిన యువత ఆశలను కాంగ్రెస్ చిదిమేసిందని ఆరోపించారు. ఉద్యోగాలు అడిగితే పోలీసులతో అణచివేస్తున్నారని ఆమె మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్ బోగస్‌గా మారిందని, జాబ్ క్యాలెండర్ అడ్రస్ లేకుండా పోయిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే మోసం, వంచన అనే మాటను నిలబెట్టుకుందని ఆమె వ్యాఖ్యానించారు. తెలంగాణ పోరాటాల పురిటిగడ్డ అని గుర్తుచేసిన కవిత, ఇచ్చిన హామీని నిలబెట్టుకుని 2 లక్షల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వెంటనే అమలు చేయించాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు.

## శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం..
## అఫిడవిట్ దాఖలు చేయాలని దేవస్వమ్ బోర్డు నిర్ణయం

ఢిల్లీ: శబరిమల ఆలయంలోకి మహిళలందరికీ ప్రవేశం కల్పిస్తూ 2018లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పును ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది. ఈ తీర్పును సమీక్షించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టిన నేపథ్యంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు నిర్ణయించింది. శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న ఆచారాలను, సంప్రదాయాలను కాపాడేందుకు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. ఆలయంలో దశాబ్దాలుగా కొనసాగుతోన్న సంప్రదాయాన్ని తాము సమర్థిస్తున్నామని, మహిళల ప్రవేశంపై అదే ఆచారం కొనసాగాలని బోర్డు తెలిపింది. మార్చి 14వ తేదీ లోగా సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలని బోర్డు సమావేశంలో నిర్ణయించారు. మహిళల ప్రవేశానికి సంబంధించి పాత సంప్రదాయాన్నే కొనసాగించాలనే విషయంలో బోర్డులో ఎవరికీ భిన్నాభిప్రాయాలు లేవని బోర్డు సభ్యులు తెలిపారు. దేవాలయం పవిత్రతను, పురాతన సంప్రదాయాలను కాపాడటమే బోర్డు ప్రాథమిక బాధ్యత అన్నారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అఫిడవిట్ సమర్పిస్తామని వెల్లడించారు.

## రాజధాని నగరాన్ని జ్యుడిషియల్ హబ్‌గా మారుస్తాం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నేషనల్ జ్యుడిషియల్ అకాడమీ ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు విన్నవించారు. అవకాశమిస్తే నిర్మాణాల బాధ్యత తీసుకొని, అన్నివిధాలా సహకరిస్తామన్నారు. రాజధానిలో నిర్మించే 'జస్టిస్ సిటీ'ని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలనుకుంటున్నామని.. అందుకు అవసరమైన సూచనలు, సలహాలిచ్చి మార్గదర్శకత్వం చేయాలని సీజేఐని కోరారు. జ్యుడిషియల్ అకాడమీ, మధ్యవర్తిత్వ కేంద్రం, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా భవనం లాంటివన్నీ ఈ 'జస్టిస్ సిటీ'లో ఉంటాయని చెప్పారు. న్యాయవ్యవస్థ, పరిపాలనకు సంబంధించిన ప్రతి విభాగం ఇక్కడ ఉండేలా చూస్తామన్నారు. అమరావతిని జ్యుడిషియల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. విజయవాడలో ఆదివారం 'మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి చర్చ' నిర్వహించారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు. సీజేఐ సూచనల మేరకు ఏపీ జ్యుడిషియల్ అకాడమీ కోసం మరికొంత భూమి కేటాయిస్తామని సీఎం తెలిపారు. సీజేఐ సహా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు రోజంతా అమరావతిలో, తిరుపతిలో గడపటం ఆనందంగా ఉందని, రాష్ట్ర చరిత్రలో ఇదో చారిత్రక సందర్భమన్నారు. సీఎం ప్రసంగంలోని ప్రధానాంశాలు... మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారమైతే ఒక్కో కేసుకు మధ్యవర్తులకు ప్రస్తుతం రూ. 3 వేలు చెల్లిస్తున్నాం. దీన్ని రూ. 10 వేలకు పెంచుతున్నాం. కేసులు పరిష్కారం కాకపోయినా సరే మధ్యవర్తిత్వం వహించినందుకు రూ. 3 వేలు చెల్లిస్తాం. సంప్రదింపుల ద్వారా చేపట్టిన అత్యుత్తమ ప్రాజెక్టు రాజధాని అమరావతి. ప్రపంచంలో ఇలాంటిది ఇంకెక్కడా లేదు. సంప్రదింపులతో 29వేల మంది రైతుల నుంచి 33వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా సమీకరించి రాజధానిని నిర్మిస్తున్నాం. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్. ప్రతి ఒక్కరూ అమరావతిలో ఓ ఇంటి స్థలం ఉంచుకోండి. ఇక్కడ అత్యుత్తమ జీవన ప్రమాణాలుంటాయి. కాలుష్యరహిత నగరంగా అమరావతి ఉంటుంది.

## 'వెలుగుమట్ల'లో అక్రమంగా
## వసూలు చేసిన సొమ్మును పేదలకు ఇప్పిస్తాం

ఖమ్మం: వెలుగుమట్ల వినోబాభావే నగర్ భూదాన్ భూముల్లో తొలగించిన ఇళ్ల నిర్వాసితుల్లో నిరుపేదలు ఉన్నమాట వాస్తవమేనని, అర్హులకు ఈ నెల 15వ తేదీలోపు నివాసస్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ముగ్గు పోస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఇళ్ల కూల్చివేత విషయంలో కొందరు రాజకీయ నాయకులు తోచినట్లు మాట్లాడుతున్నారని తెలిపారు. భూదాన్ భూముల్లో కొందరు ఎనిమిదేళ్ల క్రితం, మరికొందరు ఏడెనిమిది నెలల క్రితం మొత్తం 720 కుటుంబాలు గృహాలు నిర్మించుకొని నివసిస్తున్నాయని, కూల్చివేత అనంతరం పూర్తి స్థాయిలో సర్వే చేయడంతో నిజాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఇల్లు కట్టుకున్న వారిలో కొందరు ప్రభుత్వోద్యోగులున్నారని, కొద్దిమంది గతంలో ఇందిరమ్మ ఇళ్లు పొందారని, మిగిలిన వారిలో పేదలు ఉన్నారన్నారు. పేదల దీవెనతో ఏర్పడిన ప్రభుత్వంలో ఎవరికీ అన్యాయం చేయొద్దని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని, అందుకే భరోసా ఇవ్వడానికి వచ్చినట్లు చెప్పారు. గతంలోనూ ఇళ్లను కూలగొట్టారని, ఇప్పుడూ కూల్చడంతో రెండుసార్లు నష్టపోయామని బాధితులు చెబుతున్నారన్నారు. వెలుగుమట్లలో పేదలు ఉచితంగా గృహాలు నిర్మించుకోలేదన్నారు. రూ. 30 వేలతో మొదలుపెట్టి రూ. 8 లక్షల వరకు అక్కడ స్థానిక నాయకులు కొందరు వసూలు చేశారని మంత్రి ఆరోపించారు. సామాజిక, ఆర్థిక సర్వేలో అర్హులను గుర్తిస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా వారికి నివాస యోగ్యమైన స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళు మంజూరు చేస్తామన్నారు. అక్కడ మౌలిక వసతులతో పాటు అంగన్‌వాడీ కేంద్రం, సర్కారు బడి ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఆరేళ్లుగా నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, ఏ ప్రభుత్వమైనా కూల్చుతుందని భయపడుతూనే ఉన్నామని బాధితులు చెబుతున్నారని, దళారుల మాటలు నమ్మి మోసపోయామని మొరపెట్టుకున్నారని చెప్పారు. వారి నుంచి వసూలు చేసిన సొమ్ము బాధితులకు ఇప్పిస్తామన్నారు. కొందరు మాజీ మంత్రులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, విపక్షాలు నిజాలు మాట్లాడాలని పేర్కొన్నారు

## పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్ లు

## మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు


**ఈవారం దాత స్వర్గీయ ముసిరెడ్డి ఆంజనేయులు జ్ఞాపకార్థం వారి కుమారుడు ముసిరెడ్డి నాగేశ్వరావు ఆర్థిక సహాయం**



కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 2:నేటి శుభోదయ : జగ్గంపేట లొ స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత కాట్రావులపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ ముసిరెడ్డి ఆంజనేయులు జ్ఞాపకార్థం వారి కుమారులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ వారం అన్న క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగా జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీనుమణి బాబు, ముసిరెడ్డి శ్రీనివాస్ హాజరై పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయం అందజేశారని గత వైసిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్ రద్దు చేస్తే అప్పటినుంచి ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని తొందర్లోనే ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభమవుతుందని ఈవారం 500 మందికి అన్నదానం నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, పిలా మహేష్, రాయుడు శివ, కాకరపల్లి కామేష్, కానేటి ప్రసాద్, దువ్వ మోజేష్, వెలిశెట్టి బుజ్జి, బద్ది సురేష్, బండారు నాని తదితరులు పాల్గొన్నారు.

## వీరంకి కుటుంబరావు అకాలమృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

**-కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్**



పెనమలూరు, మార్చి 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) : తెలుగుదేశం పార్టీకి విశిష్ట సేవలు అందించిన వ్యక్తి కుటుంబరావని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్ లు అన్నారు. సోమవారం యనమలకుదురు తెలుగుదేశం పార్టీ బి సి నాయకుడు వీరంకి కుటుంబరావు సంస్కరణ సభలో పాల్గొని మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బోడే ప్రసాద్ ఆదేశాల మేరకు కుటుంబరావు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తన వంతు కృషి చేసేవాడని, బీసీలకు ముఖ్యంగా గౌడ సామాజిక వర్గీయులకు నిత్యం అందుబాటులో ఉంటూ తనకు తోచినంత సహాయం చేసే వ్యక్తి అన్నారు. అటువంటి నాయకుడిని కోల్పోవడం చాలా విచారకరమన్నారు.వీరంకి కుటుంబరావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అన్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్ బాబు, బెజవాడ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.తొలత వీరంకి కుటుంబరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## మున్సిపాలిటీ సుందరీకరణకు సహకరించండి..!

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



మాచర్ల: ఆర్సి ఇన్చార్జి మార్చి 2;నేటి శుభోదయ :మున్సిపాలిటీ సుందరీకరణకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. పట్టణంలో నూతనంగా వేస్తున్న ఇన్నర్ బైపాస్



రోడ్డు పనులను ఆయన సోమవారం స్వయంగా పరిశీలించారు. స్థానిక రింగ్ రోడ్డు వద్ద నుంచి మార్కెట్ యార్డ్ వరకు జరుగుతున్న రోడ్డు పనులను, డ్రైనేజీ నిర్మాణాలను అధికారులతో సమీక్షించారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. డ్రైనేజీ ఆక్రమణలను గుర్తించి, ఆక్రమణలను తొలిగింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మౌళిక వసతుల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యం ..!

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



మాచర్ల ఆర్ సి ఇన్చార్జి మార్చి 2;నేటి శుభోదయ :మౌళిక వసతుల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణంలోని 8,9,10,11 వార్డుల నందు దాదాపు రూ. 2 కోట్ల 50 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే జూలకంటి సోమవారం పరిశీలించారు. నాణాత్య ప్రమాణాలను, మురుగు నీటి ప్రవాహానికి అడ్డుగా మారిన డ్రైన్ల ఆక్రమణలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో సివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. వినాయకుని గుట్ట, ఎరుకల, సెరిల్ కాలనీలు, ఎర్రగడ్డ, రోప్ లైన్ వంటి ప్రాంతాలను గడిచిన రెండు దశాబ్దాలుగా పట్టించుకున్న నాధుడు లేరని, కూటమి ప్రభుత్వంలో నేడు మౌళిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామన్నారు. కుప్పంతో సమానంగా నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు సహకారంతో సర్వతోముఖాభివృద్ధితో మాచర్ల దుసుకుపోతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను అన్నీవిధాలుగా ఆదుకుంటాం..!

**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి మార్చి 2;నేటి శుభోదయ :రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలను కూటమి ప్రభుత్వం అన్నీవిధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అంగన్వాడీలకు జీతాలు పెంచి, ఆర్థిక భరోసా ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతోందన్నారు. అలానే కూటమి ప్రభుత్వంలో 56 వేల మొబైల్ ఫోన్ల పంపిణీ చేసి, పని భారాన్ని తగ్గించమన్నారు. అంగన్వాడీ సిబ్బంది డిమాండ్ చేస్తున్న 10 డిమాండ్లలో ఇప్పటికే తొమ్మిది కోర్కెలను కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. మిగిలిన డిమాండ్లపై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలన చేస్తుందని తెలిపారు. గతంలో 40 రోజులు ధర్నా చేసినా.., జగన్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోలేదని, చంద్రబాబు నాయకత్వంలో అంగన్వాడీల సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తామన్నారు. అంతేకాక అంగన్వాడీల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి, త్వరలో సరైన నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

## రామయ్య పెళ్లి కొడుకు!..

**అందరూ ఆహ్వానితులే!..**

**నేడు చంద్రగ్రహణం -మరునాడు రామయ్య పెళ్లి కొడుకు!..**


**శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!..**



వి.ఆర్.పురం,మార్చి2(నేటి శుభోదయ ప్రతినిధి) :4 వ తారీకున పెళ్లి కొడుకును చేస్తున్నాం,అందరూ ఆహ్వానితులే!జై శ్రీరామ్ భక్తులు, వచ్చి ఈవేడుకను కల్లారా చూచి తరించాలని,శ్రీరాముడి కృపను పొందాలని శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,భక్తులను,ప్రజలను కోరారు.సోమవారం పోలవరం జిల్లా వరరామచంద్రాపురం,మండలంలోని శ్రీరామగిరి గ్రామములో శబరి,గోదావరి,సంఘమం,నదిఒడ్డున గిరిపై(గుట్టపై) వెలసియున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయమునందు ప్రతి సంవత్సరము చైత్రశుద్ధపౌర్ణమి హోలీ పండుగరోజు శ్రీరామచంద్రుని పెళ్ళికొడుకుని చేయడం ఆనవాయితీగా వస్తుందని,నేడు చంద్రగ్రహణం ఏర్పడుతుండటంతో మరునాడు బుధవారం రోజునరామయ్యను పెండ్లికొడుకునిచేయడానికి నిర్ణయించినట్లు శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,ఆలయ కమిటీ సభ్యులు ఓప్రకటనలోతెలిపారు.4తారీఖున శ్రీరాముని పెండ్లి కొడుకుని చేస్తున్నందున భక్తులందరూ పాల్గొని జయప్రదంచేయాలని శ్రీరాముడి,కృపకు పాత్రులు కాగలరని కోరారు.భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.ఈవేడుకను సాంప్రదాయ పద్దతిలో ఎప్పటిలాగానే చేస్తున్నామన్నారు.



## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం!..



వి.ఆర్.పురం, మార్చి2 (నేటి శుభోదయ ప్రతినిధి) :నేడు3- 3- 2026 మంగళవారం ఫాల్గుణశుద్ధపౌర్ణమి,గ్రహణ స్పర్షకాలం,3-19 గంటల నిమిషాలకు,ఈ గ్రహణం పుబ్బ నక్షత్రం సింహారాశిలో సంభవిస్తుంది.సింహారాశివారు ఈ గ్రహణంచూడరాదు గర్భిణీస్త్రీలు గ్రహణసమయంలో ప్రశాంతంగాఉండుట మేలు జరుగుతుంది.మేషం-కర్కాటకం-సింహం-కన్యా- వృచ్చిక-ధనుస్సు-కుంభం-మీనం. ఈ రాశులయందు చంద్రగ్రహణ ప్రాణోపంఉంటుంది.మరుసటి రోజునతగిన గ్రహణశాంతి చేసుకొంటేమంచిది మీ,మీ,దగ్గరలోని బ్రాహ్మణులను తెలుసుకుంటే గ్రహణశాంతికి కావలసిన వస్తువులు చెప్పుతారు.(1)వెండి చంద్రబింబం (2)బీయం(3)వెండి నాగబింబం (4) తెల్లటి కండువా(5)రాగి పాత్ర (6)పాలు ( 7)ఆవు నేయి( 8)పెరుగు (9)తమలపాకులు,వక్కలు (10)పండ్లు సంభావణ మంత్రయుక్తంగా బ్రాహ్మణునికి ధానంచేసిన గ్రహణకాల దోషం తొలగి ఆయురారోగ్యాలతో అష్టైశ్వరాలతో వర్ధిల్లగలరని,పండితుల ఆకాంక్ష.

## జిల్లా స్థాయి స్పెల్ బి పోటీలలో- విజ్ఞాన్ విజయభేరి




ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, మార్చి 2 ( బేతురంగా, నేటి శుభోదయ) :జగ్గయ్యపేట పట్టణం విజ్ఞాన్ స్కూల్ కు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి ద్వితీయ మరియు తృతీయ బహుమతులు కన్సోలేషన్ బహుమతులతో కలిపి మొత్తం 11 బహుమతులు పొందారు 01/03/2026వ తేదీన మైలవరంలోని శాఖ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఆదివారం నిర్వహించిన స్పెల్ బి పోటీలలో పట్టణానికి చెందిన విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులు 2అ చెందిన కొండూరు అధిర ప్రజ్ఞ జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి, మోరే హర్షిక జిల్లా స్థాయి తృతీయ బహుమతి సాధించారు. అంతేకాకుండా యనుగంటి యక్షిత్, జశ్రీఖం తరిగొప్పుల లక్ష్మి చంద్రిక, 3తీస జశ్రీఖం బొల్లెద్దు రాము, ఇంటూరి మంజు ప్రియదర్శిని, బొజ్జా లోహిత, బోనగిరి మాధవీలత జశ్రీఖం రంగు హోత్విక నాగ సంజన, జశ్రీఖం కాకనబోయిన పవిత్ర, బొబ్బిలిపాటి వర్షిత్ మొదలగు వారు కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వీరి అభినందన కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శ్రీమతి తన్నీరు సుధారాణి మాట్లాడుతూ తమ స్కూల్ నుంచి హాజరైన 14 మంది విద్యార్థులలో జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి మరియు తృతీయ బహుమతి గెలుచుకోవటమే కాక కన్సోలేషన్ బహుమతులతో కలిపి మొత్తం 11 మంది విద్యార్థులు బహుమతులు గెలుచుకోవటం తమ స్కూల్ కు ఎంతో గర్వకారణం అని, ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో దీజుజు పోటీలో మరింత ప్రవీణ్యం పొందుతామని తెలిపారు.




## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కృషితో తారు రోడ్డుకు ₹.39 కోట్ల నిధులు పనులు ప్రారంభం....

**పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ....**



ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు, మార్చి 2 ( బేతురంగా, నేటి శుభోదయం) :పెనుగంచిప్రోలు ఎన్హెచ్65 నుండి ముళ్లపాడు గ్రామం వరకు గతుకులతో తీవ్రంగా దెబ్బతిన్న రోడ్డును పునర్నిర్మించేందుకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కృషితో మొత్తం ₹1 కోటి నిధులు మంజూరై పనులు ప్రారంభమయ్యాయి. ఎన్హెచ్65 నుండి ముళ్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ వరకు సుమారు 2 కిలోమీటర్ల మేర ఒక లేయర్ తారు రోడ్డు యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా ముళ్లపాడు నుండి మక్కపేట వరకు 12 కిలోమీటర్ల మేర తారు రోడ్డుకు ప్యాచ్వర్క్ పనుల కోసం ₹39 లక్షలు మంజూరు చేయబడగా, ఆ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీ నుండి ప్రారంభమయ్యే పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడం పట్ల భక్తులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే తాతయ్య కృతజ్ఞతలు తెలిపారు.బిరాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టితో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించడం ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం, రవాణా రంగాలకు ఊతమిచ్చి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్నది ముఖ్యమంత్రి గారి లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే గారు చెప్పారు.బిఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య, మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, టిడిపి నాయకులు వెల్ది అప్పారావు, ఐలపోగు వెంకటేశ్వర్లు, రోడ్డు సూపర్వైజర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# ఆశ్రమపాఠశాలలో!..

**ఘనంగాజాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు!..**

**ఆకట్టుకున 50మందివిజ్ఞాన శాస్త్రవేత్తల ఫోటో ఆవిష్కరణ!..-**

వి.ఆర్.పురం,మార్చి 2(నేటి శుభోదయ ప్రతినిధి) :వరరామచంద్రపురం మండలం సోములగూడెం లో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాల ఆవరణలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు శనివారం,అత్యంత ఘనంగాజరిగాయి.భారత దేశం,గర్వించదగ్గ శాస్త్రవేత్త,నోబెల్ బహుమతి గ్రహీత,సి.వి.రామన్ 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరించిన ఫిబ్రవరి 28వ తేదీని పురస్కరించుకొని,ఈవిజ్ఞాన ప్రదర్శననుఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పండా సునీత, విచ్చేసి,జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.విద్యార్థుల్లో దాగి ఉన్నసృజనాత్మకతను, వెలికితీయడానికి ఇటువంటి వేదికలు ఎంతో దోహదపడతాయని ఆమె కొనియాడారు.ఈప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన సైన్స్& సోషల్ వర్కింగ్ మోడల్స్ సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి.ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ,పెరుగుతున్న కాలుష్య




నివారణ మార్గాలు,అధునాతన సాంకేతిక అభివృద్ధి మరియు ఆరోగ్యసూత్రాలపై చిన్నారులు తమమేధస్సుకు పదునుపెట్టి అద్భుతమైన నమూనాలను ప్రదర్శించారు.విద్యార్థులు తాము తయారుచేసిన ప్రాజెక్టుల పనితీరును పాఠశాలసిబ్బంది మరియు విద్యార్థులకు వివరించిన తీరు వారిలోని శాస్త్రీయ దృక్పథాన్నిచాటిచెప్పిందన్నారు. పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థుల ఆవిష్కరణలతో, శాస్త్రీయ ఆలోచనలతో విజ్ఞానాన్నితలపించిందని తెలిపారు.




**ఆకట్టుకున 50 మంది విజ్ఞాన శాస్త్రవేత్తల ఫోటో ఆవిష్కరణ**

భారతీయ గడ్డపై విజ్ఞానశాస్త్ర పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగురవేసిన 50మంది శాస్త్రవేత్తల ఫోటోలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పండా సునీత,పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు కలిసి ఆవిష్కరించినతీరు అందర్నీ ఆకట్టుకున్నాయి.అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి పాఠశాలప్రధానోపాధ్యాయురాలు సునీత,మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, విజ్ఞానాన్ని సమాజ శ్రేయస్సుకోసం ఉపయోగించాలని పిలుపునిచ్చారు.విద్యార్థులను భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దుతున్న సైన్స్ ఉపాధ్యాయులను ఈసందర్భంగా వారిని ప్రశంసించడం జరిగిందని చెప్పారు.సైన్స్ ఉపాధ్యాయులు సొందె లక్ష్మయ్య,మాట్లాడుతూ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి రామన్,సరిగ్గా 98 ఏళ్ల క్రితం, అంటే 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్'ను ప్రపంచానికి చాటిచెప్పారు.ఈ చారిత్రాత్మక ఆవిష్కరణే ఆయనకు 1930లో నోబెల్ బహుమతిని తెచ్చిపెట్టింది. సైన్స్ రంగంలో నోబెల్అందుకున్న తొలి ఆసియావాసిగా రామన్ చరిత్రసృష్టించారు.ఆమహనీయుని స్మరణార్థం,దేశంలో శాస్త్రీయ దృక్పథాన్ని,పరిశోధనా జిజ్ఞాసను పెంచేలక్ష్యంతో ప్రతిఏటా ఈరోజును సైన్స్ పండుగలా నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.కాక లక్ష్మణ్ మాట్లాడుతూ,ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభకనబరిచారని, భవిష్యత్తులో వీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం







సైన్స్"డే"సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ , డ్రాయింగ్ పోటీలలో గెలుపు పొందిన విద్యార్థులకు అభినందిస్తూ సర్టిఫికెట్ అందజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రమాదేవి, వీర్రాజు,డిప్యూటీ వార్డెన్ భద్రమ్మ, సావిత్రి ,సురేష్,నీలిమ,స్వర్ణలత , కమల,వెంకటలక్ష్మి,నీలవేణి,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకలు



కామారెడ్డి ప్రతినిధి తెలంగాణ మార్చ్ 02: కామారెడ్డి...... బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకలను కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి నేరుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాం సర్ చౌరస్తా కు రాగానే పెద్ద ఎత్తున బాణాసంచాలు పేల్చుతూ ఆయనకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి ఓపెన్ టాప్ జీబ్ లో అబ్దుల్లా నగర్ లోని ఆయన వ్యవసాయ క్షేత్రానికి భారీ ఎత్తున ర్యాలీతో అక్కడికి బయలుదేరి వెళ్లారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని నియోజకవర్గాలకు, వివిధ మండలాలకు సంబంధించిన కార్యకర్తలు భారీ సంఖ్యలో కార్లు వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన భారీ కేక్ ను కట్ చేసి కార్యకర్తల మధ్య ఆనందోత్సవాల మధ్య జన్మదిన ఉత్సవాలను నిర్వహించారు. వివిధ మండలాలకు సంబంధించిన బిజెపి కార్యకర్తలు శాలువాళ్లతో బొకేలతో భారీ ఎత్తున సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ నాపై అపారమైనటువంటి నమ్మకంతో కార్యకర్తలు నాయకులు ఇప్పటివరకు నిరీక్షించి దారి పొడవునా నాయకులు కలవడంతో కొంత ఆలస్యం జరిగిందని కార్యకర్తలు క్షమించాలని కార్యకర్తల కోరారు. కార్యకర్తలకు తాను అండగా ఉండి తమ సమస్యలను నా సమస్యలుగా భావించి మీతో కలిసి పనిచేస్తుంది పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు భారత్ మాతాకీ జై పైడి ఎలా రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జహీరాబాద్ ఎల్లారెడ్డి సదాశివ నగర్ తడువాయి నాగిరెడ్డిపేట్ లింగంపేట్ గాంధారి తదితర మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావడం విశేషం. బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తమ సంఘాలతో తమ నాయకుడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్న రాజులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విందు భోజనంలో కార్యకర్తలు అందరూ ఆరగించి తిరిగి తమ తమ గమ్యస్థానాలకు బయలుదేరారు.

## సత్తుపల్లి మున్సిపాలిటీలో - 7 వ వార్డ్,8,9 వార్డు మరియు 13 వార్డుల్లో కార్యక్రమాలు



సత్తుపల్లి:: సత్తుపల్లి పట్టణం, 8,9 వార్డులు ఎన్టీఆర్ కాలనీ లో సత్తుపల్లి మున్సిపాలిటీ " స్పెషల్ డ్రైవ్ " కార్యక్రమం ను ప్రారంభించిన ..... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ . మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే 100 రోజుల్లో మున్సిపాలిటీ అభివృద్ధి, పరిశుభ్రత కార్యక్రమాలు చేపడతామని చెప్పిన మాట ప్రకారం ఈరోజు ఎన్టీఆర్ కాలనీలో సోమవారం నాడు స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమంను ప్రారంభించిన.,రాగమయి దయానంద్ . సత్తుపల్లి మున్సిపాలిటీ 7 వార్డు రాజీవ్ కాలనీలో అద్దంకి తిరుపతి సావిత్రి ఈడ వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన,రాగమయి దయానంద్,,డాక్టర్ మట్టా దయానంద్ .. సత్తుపల్లి మున్సిపాలిటీ 13 వ వార్డ్ జవహర్ నగర్ కాలనీ లో శ్రీకృష్ణుని గుడి మందిరంలో శ్రీకృష్ణ పరమాత్మ ని, రుక్మిణి దేవి కళ్యాణ మహోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ... ఎమ్మెల్యే రాగమయి దయానంద్,, డాక్టర్ మట్టా దయానంద్ . ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహాన బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, కౌన్సిలర్స్ జగన్నాథం శ్రీను, శరత్, నజిమా షరీఫ్, ఉప్పు నాగలక్ష్మి,సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు....

## పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలలో పాల్గొనండి

### పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 02(వరంగల్ మహానగరంలో ప్రఖ్యాతిగాంచిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మార్చి 29న (ఆదివారం) ప్లాటినం జూబ్లీ వేడుకలు



ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజపాయి ని పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు. చారిత్రక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వరంగల్లో చదివి ప్రస్తుతం దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులందరూ ఈ మహోత్సవానికి హాజరవుతున్నారని తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల నూతన భవన నిర్మాణం కొరకు రూ. 28 కోట్లు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మార్చి 29న నిర్వహించనున్న ప్లాటినం జూబ్లీ వేడుకల లో భాగస్వాములు కావాలని స్థానిక శాసనసభ్యులు, కలెక్టర్ ని సంఘం నాయకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నేతలు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్ రావు, యం. ప్రకాశ్, యం. భిక్షపతి, యం. శ్రీనివాసులు, యం. మల్లారెడ్డి, జి. సురేందర్, డి. సాయిరాజ్, ఏ. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో అర్జీల స్వీకరణ



సిద్ధిపేట జిల్లా బ్యూరో అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 165 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని గురుకులాలు మరియు హాస్టల్లో భోజనం, వసతి ఇతరత విషయాలను పర్యవేక్షణ చేయడానికి ఒక జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ సర్టిఫికెట్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న.

### సినీ నటుడు సుమన్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మిర్యాలగూడ మార్చి 2 మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నందు నిర్వహించిన కరాటే బెల్ట్ సర్టిఫికెట్ ల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటుడు సుమన్ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేసి వారిని అభినందించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకి ఆత్మరక్షణ విద్యలను నేర్పించడం ద్వారా ఆత్మధైర్యంతో పాటు, శారీరకంగా మానసికంగా ధృడంగా తయారు అవుతారు అని.. కావున ప్రతిఒక్కరిరు తమ పిల్లలకు కరాటే బాక్సింగ్ లాంటి ఆత్మ రక్షణ శిక్షణలు ఇవ్వాలని అన్నారు .ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న కౌన్సిలర్ బూడిద సైదులు ని అభినందించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## డయాబెటిస్ బాధితులకు అవగాహన... అత్యవసరం

### యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్)డా.ఎస్ శ్రీకాంత్ రాజు...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి( డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పిఏడి) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్ ఎండోవాస్కులర్ సర్జన్, క్లినికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) డా ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. హనుమకొండ లోని నక్కలగుట్ట యశోద హాస్పిటల్ బ్రాంచ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్నవారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఏడి) సమస్య వేగంగా పెరుగుతోందని, డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు.

## ఓడినా ప్రజాసేవలో బిజెపి నాయకుడు



నారాయణపేట మార్చి 2:నారాయణపేట పట్టణం లో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజాసేవలో బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య చురుకుగా పాల్గొనడం విశేషం. మిర్చి వెంకటయ్య 8వ వార్డు నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయినప్పటికీ ప్రజల మధ్యేఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తున్నారు. వార్డులో పారిశుద్ధ్యం,తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులను అప్రమత్తం చేసి చర్యలు తీసుకుంటున్నారు. మంచినీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దానిని గమనించి మున్సిపల్ సిబ్బందిని పిలిపించి దగ్గరుండి వెంకటయ్య మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించడంతో వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి అదనపు కలెక్టర్



నారాయణపేట మార్చి 2:: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించా లనీ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణింధర్ రెడ్డి,అధికారులకు సూచిం చారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదు లు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవి స్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వర మే పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో ప్రశాంతంగా జరు పుకోవాలి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

హోలీ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుం డా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ప్రజలకు, పోలీసు అధికా రులు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో, సాంప్రదా య పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులతో జరు పుకోవాలని సూచించారు. హోలీ పండుగతో పాటు రంజాన్ మాసం కూడా కొనసాగుతున్నందున మతసామరస్యాన్ని కాపాడుతూ పరస్పర గౌరవంతో పండుగలు నిర్వహించుకోవాలని తెలిపారు. మత పెద్దలతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరిం చారు. అతివేగం, రష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రధాన చౌరస్తాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వ హించడంతో పాటు ముఖ్య ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి నిరంతర పెట్రోలింగ్నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇష్టం లేని వ్యక్తుల పై, వాహనాలపై లేదా బహి రంగ ప్రదేశాల్లో బలవంతంగా రంగులు, రంగు నీళ్లు చల్లకూ డదని స్పష్టం చేశారు. బైకు లు, కార్లలో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని హెచ్చరించారు. హోలీ అనంతరం చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు చేసే సమయంలో యువత తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే అక్కడ కూడా బందోబస్తు ఏర్పాటు చేయా లని అధికారులకు సూచించి నట్లు తెలిపారు. తల్లిదండ్రు లు తమ పిల్లల కార్యకలాపా లను గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలంతా శాంతియుతంగా, భద్రంగా హోలీ పండుగను జరుపుకుని పోలీస్ శాఖకు సహకరించా లని ఎస్పీ కోరారు.

## ప్రజావాణి కి 113 పిర్యాదులు

తెలంగాణ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 02:కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్ డి ఓ వీణ, జడ్పీ సీఈఓ చందర్ లతో కలసి అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్ , ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటి పై అర్జీలు స్వీకరించడం జరిగిందని అన్నారు. సంబంధిత అధికారులు అర్జీదారుని సమస్యను క్లుప్తంగా పరిశీలించి పరిష్కరించాలని, తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పారశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని , విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ 1250 మంది కి పంపిణీ

### ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలి. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలిగత సంవత్సరాల ప్రశ్నా పత్రాలతో టెస్ట్ లు రాసి విద్యార్థులు ప్రాక్టీస్ చేయాలిపదవ తరగతి విద్యార్థులకు భక్త రాందాస్ కళాక్షేత్రంలో నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ , గంపా నాగేశఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు .పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మోటివేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో పదవ తరగతికి చాలా ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరు కావాలని, మనం భయపడితే చదివింది కూడా మర్చిపోతామని, పరీక్షలకు మరో 2 వారాల గడువు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు . జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని మాట్లాడుతూ భయపడితే మనకు ఉన్న సమయాన్ని సరిగ్గా వాడుకోలేమన్నారు . మనం నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు . నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని , విద్యార్థులు ఫోకస్ తో ప్రిపేర్ ఐతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు . మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు వీలైనంత వరకు గత సంవత్సరాలలో వచ్చిన ప్రశ్న పత్రాలకు సొంతంగా పరీక్ష రాసి పరీక్షించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎన్ని ప్రాక్టీస్ టెస్ట్ లు రాస్తే అంత మెరుగ్గా ఫైనల్ ఎగ్జామ్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు . ఒలంపిక్ క్రీడాకారులు ఎలాగైతే ప్రతి రోజూ ప్రాక్టీస్ చేస్తారో అదే విధంగా మనం పాఠ్యాంశాల పునశ్చరణతో పాటు ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయాలన్నారు . కార్పొరేటర్ కమర్తపు మురళి మాట్లాడుతూ విద్యార్థులు తాము ఏ సబ్జెక్టులో వీక్ ఉన్నామో తెలుసుకొని అధిగమించేందుకు కొంత అధిక సమయం కేటాయించాలని అన్నారు . మిత్ర గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని , ప్రతి రోజు కనీసం 6 నుంచి 7 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని ఎండలు పెరుగుతున్న

# పెట్టుబడుల ముసుగులో చంద్రబాబు భూదోపిడీ బోగస్ కంపెనీలకు వేల కోట్ల విలువైన భూములు

### విశాఖ జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు కెకె రాజు.



విశాఖపట్నం మార్చి-02( జిల్లా ఇంచార్జ్ రియల్ ఎస్టేట్ కంపెనీలకు 99 పైసలకే భూకేటాయింపులు ఏఎస్ఐపీ అనే కంపెనీకి 30 ఎకరాల భూమి 99పైసలకే ధారాదత్తంబహిరంగ మార్కెట్లో ఆ భూమి విలువ రూ.150 కోట్లు రూ.30 కోట్ల క్యాపిటల్ లేని కంపెనీ రూ.2,387 కోట్ల పెట్టుబడాఉద్యోగాల కల్పన పచ్చి అబద్ధం. భూదోపిడీ మాత్రమే నిజంప్రెస్మీట్లో కెకె రాజు ధ్వజం పెట్టుబడుల ముసుగులో చంద్రబాబు భారీ భూదోపిడీకి పాల్పడుతూ బినామీలకు వేల కోట్ల విలువైన ప్రభుత్వ సంపదను ధారాదత్తం చేస్తున్నాడని విశాఖ జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు కెకె రాజు ధ్వజమెత్తారు. రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఇన్నాళ్లూ ఎకరం 99 పైసలకే కేటాయిస్తూ వచ్చిన చంద్రబాబు, ఇప్పుడు ఏకంగా రూ.150 కోట్లు విలువ చేసే 30 ఎకరాల భూమిని 99 పైసలకే ఏఎస్ఐపీ అనే కంపెనీకి కట్టబెట్టారని ఆక్షేపించారు. రూ.30 కోట్ల క్యాపిటల్ లేని ఆ కంపెనీ రూ.2,387 కోట్ల పెట్టుబడి ఎలా పెడుతుందని.. 1000 మందికి ఎలా ఉద్యోగాలు ఇస్తుందని నిలదీశారు. మరోవైపు 99 పైసలకే భూములిచ్చిన సత్వా, ఉర్సా, కపిల్, రహేజా వంటి కంపెనీలు ఇప్పటివరకు పనులు కూడా ప్రారంభించలేదని విశాఖ సిటీ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కెకె రాజు గుర్తు చేశారు. ప్రెస్మీట్లో కెకె రాజు ఇంకా చిత్తశుద్ధి ఉంటే భూములు వేలం వేయాలి విశాఖ అభివృద్ధిపై సీఎం చంద్రబాబుకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇలా 99 పైసలకే వేల కోట్ల విలువైన భూములు అప్పగించకుండా, ఆ భూములకు బహిరంగ వేలం నిర్వహించాలి. అప్పుడు నిజమైన కంపెనీలే ముందుకు వస్తాయి. అలాగే భారీ పెట్టుబడులతో వీలైనంత త్వరగా కార్యకలాపాలు మొదలుపెడతాయి. తద్వారా విశాఖ నగరం మరింత అభివృద్ధి చెందడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతాయి. అలా కాకుండా ఇలా పప్పు బెల్లాలకు వేల కోట్ల విలువైన భూములు ఊరూ, పేరూ లేని కంపెనీలకు కట్టబెడితే ఇటు విశాఖ నగరానికి కానీ, అటు ప్రజలకు కానీ, ఒక్కటంటే ఒక్క మేలు జరగదు. చంద్రబాబు అడ్డగోలు భూదోపిడీకి వ్యతిరేకంగా మా పార్టీ ప్రజలతో కలిసి పోరాతుంది. ఇవీ మచ్చుకు విశాఖలో భూపందేరాలు:

ఇంతకు ముందు ఉర్సా, సత్వా, ఏఎన్ఎస్ఆర్, రహేజా, కపిల్ వంటి కంపెనీలకు రూపాయికే ఎకరా భూమి ఇచ్చేసిన చంద్రబాబు ఇప్పుడు మరింత బరితెగించి అడ్వాన్స్డ్ సిస్టం ఇన్ ప్యాకేజ్డ్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఏఎస్ఐపీ) అనే సెమీ కండక్టర్ కంపెనీకి 30 ఎకరాల భూమిని 99 పైసలకే కట్టబెట్టేశాడు. విశాఖపట్నంలోని తర్లువాడ గ్రామంలో ఉన్న ఈ భూమి విలువ బహిరంగ మార్కెట్లో ఎకరా రూ.5 కోట్లు పలుకుతోంది. అంటే రూ.150 కోట్లు విలువ చేసే భూమిని చంద్రబాబు కేవలం 99 పైసలకే రాసిచ్చేశాడు.

గతంలో భూములందుకున్న లూలూ మాల్కి, సత్వా, రహేజా, కపిల్ వంటి రియల్ ఎస్టేట్ కంపెనీలకు చంద్రబాబు భూములు కేటాయించినా ఇంతవరకు పనులు మొదలుపెట్టలేదు. ఇదే సత్వా కంపెనీ హైదరాబాద్లో నిర్వహించిన బహిరంగ వేలంలో ఎకరం రూ.174.60 కోట్లకు సొంతం చేసుకుంటే చంద్రబాబు మాత్రం విశాఖలో రూ.3 వేల కోట్ల విలువైన భూమిని 99 పైసలకే అప్పనంగా ఇచ్చేశాడు. కమీషన్ల కోసం ప్రభుత్వ భూములను అప్పనంగా రాసిచ్చేస్తున్నారు. పెట్టుబడుల పేరుతో కట్టుకథలు చెప్పి బోగస్ కంపెనీల ముసుగులో విలువైన భూముల దోపిడీ జరుగుతోంది. ఇదీ ఏఎస్ఐపీ 'ఘన' చరిత్ర: నిజానికి 30 ఎకరాల భూమిని అప్పనంగా పొందిన అడ్వాన్స్డ్ సిస్టం ఇన్ ప్యాకేజ్డ్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఏఎస్ఐపీ) రూ.2,387 కోట్ల పెట్టుబడి పెడుతుందని, దాని ద్వారా 1000 ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. 2017 నవంబరులో తెలంగాణలో రిజిస్టర్ చేయబడిన ఈ కంపెనీ ఆథరైజ్డ్ క్యాపిటల్ కేవలం రూ.30 కోట్లు కాగా, పెయిడ్అప్ క్యాపిటల్ రూ.15.17 కోట్లు. 202324 బ్యాలెన్స్ షీట్లో ఆ కంపెనీ కేవలం కోటి రూపాయల లావాదేవీలు మాత్రమే చూపించింది. ఇంకా కేవలం 40 మంది మాత్రమే ఉద్యోగులున్న ఈ కంపెనీ రూ.2,387 కోట్లు పెట్టుబడి పెడతామని ముందుకొచ్చిందే ఆలస్యం అన్నట్లు, రూ.150 కోట్ల విలువైన 30 ఎకరాల భూమిని ప్రభుత్వం కట్టబెట్టేసింది. ఇంత కంటే దారుణం, భూదోపిడి మరొకటి ఉంటుందా. అమరావతి కోసం విశాఖ అభివృద్ధిపై వేటు విశాఖ అభివృద్ధి చెందితే అమరావతి రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బ తింటుందని చంద్రబాబు భయం. ఆ భయంతో ఫేక్ కంపెనీలను సృష్టించి విశాఖలో విలువైన భూములు పప్పుబెల్లాలకు రాసిచ్చేస్తున్నాడు. చంద్రబాబు 99 పైసలకు రాసిచ్చేస్తున్న భూములకు వేలం నిర్వహిస్తే ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం వస్తుంది. విశాఖ మరింత అభివృద్ధి చెందుతుంది. కానీ ఈ ఫేక్ కంపెనీల కారణంగా వేల కోట్ల విలువైన ప్రభుత్వ సంపద చంద్రబాబు బినామీల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బహిరంగ వేలం నిర్వహించకుండా 99 పైసలకే భూములు కేటాయించే విధానం తప్పని ప్రశ్నిస్తుంటే నా ఇష్టమని నారా లోకేష్ అహంకారంతో మాట్లాడుతున్నాడు. ప్రభుత్వ ఆస్తులకు కస్టోడియన్లా ఉంటారని ప్రజలు వారికి అధికారమిస్తే ఆ అధికారాన్ని అడ్డం పెట్టుకుని తండ్రీకొడుకులు విలువైన భూములు కాజేస్తున్నారు. ఇది చాలదన్నట్టు చంద్రబాబు తన కొడుకు తోడల్లుడు భరత్ ఆక్రమించిన రూ.5 వేల కోట్ల విలువైన అసైన్డ్ భూములను గీతం వర్సిటీకి ఇస్తూ, జీవీఎంసీ సమావేశంలో ఆమోదముద్ర వేయించారని కెకె రాజు గుర్తు చేశారు.

నేటి శుభోదయ

సంపాదకీయం

# చిరంజీవి మానవుడు!

అమృతం తాగిన దేవతలకు మరణం ఉండదు. అందుకే దేవతలను అమర్త్యులన్నారు. మానవులకు మరణం తప్పదు. అందుకే మానవులను మర్త్యులన్నారు. మానవులే కాదు, భూమ్మీద పుట్టిన ప్రతిజీవి కాలం తీరాక కాలధర్మం చెందక తప్పదు. దేవతల మాదిరిగానే జరామరణాలను జయించాలనే కోరిక మానవులకు చిరకాలంగా ఉంది. అయితే, అది ఇప్పటి వరకు నెరవేరని కలగానే మిగిలి ఉంది. అమరత్వ సాధన అసాధ్యమని ఎందరో శాస్త్రవేత్తలు, తత్త్వవేత్తలు కొట్టిపారేసినా, దీని కోసం మానవులు తరతరాలుగా కలలు కంటూనే ఉన్నారు. మానవాళికి గల ఈ చిరకాల స్వప్నానికి దేశవిదేశాల పురాణాలే నిదర్శనం. ప్రపంచంలోనే తొలి పురాణంగా చెప్పుకోదగిన 'గిల్గమేష్'లో రాజైన ఉరుక్ తన మిత్రుడు ఎంకిడు మరణం తర్వాత అమరత్వ సాధన కోసం విఫలాన్వేషణ సాగించాడు. మన పురాణాల్లో శు క్రాచార్యుడి శాపం వల్ల అకాల వార్ధక్యం పొందిన యయాతి%-% తన కొడుకు పురుడి వల్ల పునర్యవ్వనం పొందిన ఉదంతం మనకు తెలిసినదే! పురాణ గాథలలో మినహా వాస్తవ జీవితంలో జరామరణాలను శాశ్వతంగా జయించిన వారెవరూ లేరు. సగటు మనిషి నూరేళ్లు బతకడమే గగనం. నిండు నూరేళ్లు బతకమనే కోరికతోనే 'శతాయుష్మాన్ భవ' అని పెద్దలు ఆశీర్వదిస్తూ ఉంటారు. ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చాక మానవుల సగటు ఆయుర్దాయం ఇదివరకటి కంటే బాగా పెరిగింది. వైద్యశాస్త్రం చెప్పుకోదగిన పురోగతి సాధించిన ఇప్పటికాలంలోనూ ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే మనుషుల సగటు ఆయుర్దాయం డెబ్బయి మూడేళ్ల పైచిలుకు మాత్రమే! సంపన్న దేశాల్లో శతాయుష్కుల సంఖ్య నెమ్మదిగా పెరుగుతోంది. జపాన్‌లో శతాయుష్కుల సంఖ్య ఇటీవలే లక్షను దాటింది. పంతొమ్మిదో శతాబ్ది చివరినాళ్లలో పరమపదించిన త్రైలింగస్వామి దాదాపు మూడు వందల ఏళ్లు జీవించి నట్లుగా చెబుతారు. అయితే, అందుకు నిర్దుష్టమైన ఆధారాలేవీ లేవు. చరిత్రకెక్కిన ఆధారాల ప్రకారం చెప్పుకోవాలంటే, ఫ్రాన్స్‌కు చెందిన జాన్ కాల్మన్ అనే మహిళ నూట ఇరవై రెండేళ్ల నూట అరవై నాలుగు రోజులు బతికింది. ఇప్పటి వరకు ఆమె రికార్డును అధిగమించిన వారెవరూ లేరు. 'ఎవడు బతికాడు మూడు యాభైలు' అని మనకొక నానుడి ఉంది. నిండు నూరేళ్లు బతికిన వారున్నారే గాని, నూటయాభై ఏళ్లు బతికిన మనుషులెవరూ ఇప్పటి వరకు లేరు. కరవు కాటకాలు, మహమ్మారులు, మాయరోగాలు, ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు, యుద్ధాలు, అలజడుల వంటివి మనుషుల అకాల మరణాలకు కారణమవుతున్న నేపథ్యంలో మనిషి నిండు నూరేళ్లు బతకడమే ఘనత! అలాగని, ఇంతటితోనే మనుషులు సరిపెట్టుకోవడానికి మనుషులు సిద్ధంగా లేరు. యవ్వనాన్ని, జీవితకాలాన్ని వీలైనంతగా పొడిగించుకునే ప్రయత్నాలను, అంతిమంగా అమరత్వాన్ని సాధించే ప్రయత్నాలను విరమించుకోవడం లేదు. ఇలాంటి ప్రయత్నాలను సాగిస్తున్న వాళ్లలో అమెరికన్ సంపన్నుడు బ్రయాన్ జాన్సన్‌ను 'కలియుగ యయాతి'గా చెప్పుకోవచ్చు. ఇతగాడి వయసు నలభై ఎనిమిదేళ్లు. యవ్వనాన్ని పొడిగించుకునేందుకు బ్రయాన్ తన పదిహేడేళ్ల కొడుకు నెత్తురును ఎక్కించుకోవడం సహా నానా చికిత్సలు పొందుతూ కొన్నేళ్లుగా వార్తలకెక్కుతున్నాడు. బ్రయాన్ మహాశయుడు వ్యాపారవేత్తే గానీ, శాస్త్రవేత్త కాదు. అందువల్ల ఇతగాడి ప్రయత్నాలను జనాలు వెర్రిమొర్రి చేష్టలుగానే చూస్తున్నారు. అయితే, ఇటీవల 'లోన్వి బయోసైన్స్' అనే చైనీస్ కంపెనీ ఒక అద్భుత మాత్రను రూపొందించింది. దీనిని తీసుకుంటే, మనుషులు నిక్షేపంగా మూడు యాభైలు బతకగలరనీ, అనతికాలంలోనే దీనిని జనాలకు అందుబాటులోకి తీసుకు వస్తామనీ సదరు కంపెనీ సీఈవో ఇప్ ఝు చెబుతున్నారు. ఇదిలా ఉంటే, మరణించిన వారిని పునర్జీవితులను చేసే సాంకేతికత భవిష్యత్తులో అందుబాటులోకి రాగలదనే నమ్మకంతో 'క్రయోనిక్స్' ప్రయోగాలు కూడా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అలాంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చేంత వరకు మృతదేహాలను అతిశీతల వాతావరణంలో భద్రపరుస్తున్నారు. ఇదే గనుక సాధ్యమైతే రేపటి మానవుడు చిరంజీవి కాగలడేమో!

# గుండె పోటు బాధితులకు వరం సీపీఆర్.. అసలు సీపీఆర్ అంటే ఏమిటి.. దీన్ని ఎలా చేయాలి..?



ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా హార్ట్ ఎటాక్‌లతో మృతి చెందుతున్న వారి సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోంది. భారత్‌లో ఈ సంఖ్య మరీ అధికంగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. మన దేశంలో ప్రతి గంటకు గుండె జబ్బులు లేదా హార్ట్ ఎటాక్‌ల కారణంగా సుమారుగా 250 మంది మరణిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. 2007 నుంచి 2013 మధ్య కాలంలో గుండె జబ్బుల మరణాల శాతం 22 ఉండగా, 2021-23 మధ్య కాలంలో అది ఏకంగా 9 శాతం పెరిగి 31కి చేరుకుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రతి ఒక్కరు తమ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని వైద్య నిపుణులు అంటున్నారు. అయితే చాలా వరకు గుండె సంబంధ మరణాల్లో హాస్పిటల్‌కు సరైన సమయంలో రాకపోవడం వల్లే సంభవిస్తున్నాయని అంటున్నారు. కనుక సరైన సమయంలో బాధితులను హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. అయితే ఇందుకు బాధితులకు గుండె పోటు వచ్చిన వెంటనే సీపీఆర్ చేయాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.

## సీపీఆర్ అంటే..?

గుండె పోటు వచ్చిన వారికి వెంటనే సీపీఆర్ చేస్తే వారు జీవించే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని డాక్టర్లు సూచిస్తున్నారు. అయితే చాలా మందికి సీపీఆర్ పై అవగాహన లేదు. అనేక మందికి అసలు సీపీఆర్ అంటేనే తెలియదు. ఈ క్రమంలోనే సీపీఆర్‌పై ప్రజల్లో అవగాహన పెరగాలని వారు అంటున్నారు. సీపీఆర్ అంటే Cardio Pulmonary Resuscitation (CPR) అని పూర్తి అర్థం వస్తుంది. గుండె పోటు వచ్చిన వారికి సీపీఆర్ చేస్తే గుండె కండరాలకు జరిగే నష్టం చాలా వరకు నివారించబడుతుంది. ఈ క్రమంలో వారిని సకాలంలో హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తే చాలా వరకు నష్టం నుంచి తప్పించుకోవచ్చు. దీని వల్ల గుండెకు ఎలాంటి హాని జరగదు. దీర్ఘకాలంలోనూ గుండెకు ఎలాంటి ముప్పు వాటిల్లదు. అలాగే బాధితులు ఎక్కువ కాలం పాటు జీవించి ఉండే అవకాశాలు పెరుగుతాయి. అయితే సీపీఆర్ ఎలా చేయాలనే వివరాలను వైద్యులు వెల్లడిస్తున్నారు.

ఎలా చేయాలి..?

గుండె పోటు లేదా కార్డియాక్ అరెస్ట్ అయిన వారికి సీపీఆర్ చేయాలి. దీని వల్ల వారి ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఇక సీపీఆర్ చేసేందుకు గాను ఈ స్టెప్స్‌ను అనుసరించాల్సి ఉంటుంది. కార్డియాక్ అరెస్ట్ లేదా గుండె పోటు వచ్చిన వారిని ముందుగా నేలపై వెల్లకిలా పడుకోబెట్టాలి. తరువాత ఒక అరచేతిని మరో అరచేతిపై ఉంచి రెండు చేతులతో బాధితుల ఛాతి మధ్యలో 30 సార్లు ప్రెస్ చేస్తూ ఒత్తిడి కలిగించాలి. ఈ ప్రక్రియను సున్నితంగా చేయాలి. తరువాత 2 సార్లు నోటితో శ్వాస ఇవ్వాలి. ఇలా బాధితులకి స్పృహ వచ్చే వరకు చేయాలి. ఇక చిన్నారులకు అయితే ఛాతి మధ్యలో ఒక చేతితో అదిమితే చాలు. అదే శిశువులకు అయితే ఛాతి మధ్యలో రెండు వేళ్లతో అదమాలి. ఇలా బాధితులకు సీపీఆర్ చేయాల్సి ఉంటుంది.

## సీపీఆర్ వల్ల కలిగే లాభం..

సీపీఆర్ చేయడం వల్ల శరీర భాగాలకు రక్త సరఫరా పునరుద్ధరించబడుతుంది. ఆగిపోయిన గుండె తిరిగి ప్రారంభం అవుతుంది. గుండె ద్వారా రక్తం పంపింగ్ మొదలవుతుంది. దీంతో మెదడుకు కూడా రక్త సరఫరా జరుగుతుంది. దీని వల్ల బాధితులు స్పృహలోకి వస్తారు. ప్రాణాపాయం తప్పుతుంది. తరువాత కొన్ని గంటల్లోగా హాస్పిటల్‌లో చేరినా చాలు, దీంతో ప్రాణాలను రక్షించుకోవచ్చు. ఇలా సీపీఆర్ ప్రక్రియ గుండె పోటు బాధితులకు ఎంతో మేలు చేస్తుంది. ఇక సీపీఆర్ చేయడం వల్ల అలాంటి స్థితిలో ఉన్న చాలా మందిని రక్షించుకోవచ్చు. ఛాతిపై ఒత్తిడి కలిగిస్తూ అదమడంతోపాటు నోట్లో నోరు పెట్టి శ్వాస అందించాలి. ఇలా చేస్తేనే సీపీఆర్ పూర్తి చేసినట్లు అవుతుంది. అలా కాకుండా కేవలం ఛాతిపై ఒత్తిడి కలిగించడం వల్ల ఎలాంటి ఫలితం ఉండదు. కనుక సీపీఆర్ ప్రక్రియను సరైన రీతిలో చేయాల్సి ఉంటుంది. అయితే దీనిపై మరింత సమాచారం తెలుసుకోవాలంటే కింద ఇచ్చిన వీడియోను చూడవచ్చు.

# ఒడిశా మేల్కొనాలి!

వలస జీవులపై విషం కక్కే సంస్కృతి ఒడిశాలో ఇంకా పోలేదని అక్కడ జరుగుతున్న దాడులు తెలియజేస్తున్నాయి. ఒకప్పుడు పిల్లల్ని అపహరించడానికొచ్చారనో, మహిళలపై అఘాయిత్యానికి పాల్పడబోయారనో బెంగాల్ నుంచి వలసవచ్చి చిన్నా చితకా పనులు చేసుకుంటున్నవారిపై దాడులు జరిగాయి. ఇప్పుడు 'విదేశీయుల' పేరిట ఆ వేలంవెర్రి కొనసాగుతోంది. ఒడిశాలోని గంజాం జిల్లాలో బెంగాల్ నుంచి ఉన్ని దుస్తులు అమ్ముకోవటానికి వచ్చిన యువకులపై అయిదారు నెలలుగా మూకలు దాష్టీకం చేస్తున్నాయి. ఎవరూ అకారణంగా ఉన్న ఊరునూ, అయినవారినీ వదిలి వలసలకు సిద్ధపడరు. సరైన జీవిక దొరక్క తప్పనిసరై వేరే ప్రాంతానికి వెళ్లేందుకు సిద్ధపడతారు. కొన్ని వలసలు సీజనల్‌గా ఉంటాయి. తొలకరి సమయంలో పంట పొలాల్లో పనులు దొరుకుతాయని వచ్చేవారుంటారు. శీతకాలం సమీపించే సమయానికి ఉన్ని దుస్తులు, దోమతెరలు వగైరాలు అమ్ముకోవడానికి పోతారు. అదేమీ భద్రమైన జీవితం కాదు. సంపాదనపై అనిశ్చితి. వచ్చిన తృణమో, పణమో రక్షించుకోవటం కూడా సమస్య. స్థానికుడు కాదని తెలిశాక రౌడీ మూకల ఆగడాలుంటాయి. పోలీసులు సరేసరి. వలస పోయేవారికి శాశ్వత చిరునామా ఉండదు గనుక స్వరాష్ట్రంలోనూ, వలసపోయే రాష్ట్రంలోనూ కూడా తిప్పలే. వారు ఎక్కడా ఓటు బ్యాంకు కాదు. కనుక సంక్షేమం ఎప్పుడూ ఆమడ దూరంలో ఉంటుంది. ఇప్పుడు వలస జీవులను అకారణంగా వేధించటానికి 'విదేశీయులు' అనే ఆయుధం అక్కరకొస్తోంది. పార్టీలు తమకు రాలిపడతాయనుకున్న ఓట్ల కోసం ఈ ఆయుధాన్ని నిర్విచక్షణగా ఉపయోగిస్తుంటే రౌడీ మూకలకూ అదే ఆదర్శం! నాలుగు రోజుల క్రితం రాహుల్ ఇస్లాం అనే యువకుడిపై గంజాం జిల్లాలోని గ్రామంలో మూక విరుచుకుపడి తీవ్రంగా దాడిచేసి, అతని దగ్గరున్న రూ. 6,000 అపహరించింది. ఆధార్ కార్డు అడగటం, అది నకిలీదని ఆరోపిస్తూ కొట్టడం సరే.... అతని పేరునుబట్టి వేరే మతం వాడని తెలిశాక 'జై శ్రీరాం' అని బలవంతంగా అనిపించి సమస్తం ఊడ్చి పంపారు. అంతకు నాలుగు రోజుల ముందు బెంగాల్ నుంచి వెళ్లిన మరో ఇద్దరు యువకులకు కూడా ఇలాంటి అనుభవమే ఎదురైంది. ఈ ఉదంతాలపై పశ్చిమ బెంగాల్ వలస కార్మికుల సంక్షేమ సంఘం ఒడిశా డీజీపీకి ఫిర్యాదు చేసింది. ఫలితం ఉంటుందా? ఫిర్యాదు చేయడానికి పోతే 'బతకాలని ఉంటే ఇటువైపు వచ్చే ప్రయత్నం చేయొద్ద'ని పోలీసులు ఉచిత సలహా ఇచ్చారట. కొన్ని వారాల క్రితం బెంగాల్ నుంచి పోయిన ముగ్గురు కూలీలు పోలీసుల నుంచి ఇలాంటి సమస్యే ఎదుర్కొన్నారు. వారిపై బంగ్లాదేశీయులన్న ముద్రవేసి మూడు రోజులపాటు పోలీసు స్టేషన్‌లో నిర్బంధించగా, చివరకు పశ్చిమ బెంగాల్ పోలీసుల జోక్యంతో బయటపడ్డారు. కేంద్రపారా, ఝార్సుగూడ, జగత్‌సింగ్ పూర్ జిల్లాల్లో బెంగాల్ నుంచి వచ్చిన 500 మందికి పైగా వలస కార్మికులను



పోలీసులు నిర్బంధించి పలు విధాలుగా వేధించారు. ఏడేళ్ల క్రితం గుజరాత్‌లో ఒక పసిపాపపై బిహార్‌కు చెందిన యువకుడు లైంగిక నేరానికి పాల్పడ్డాడని ఆరోపణ వచ్చినప్పుడు మూకలు చెలరేగి 'బయటి వ్యక్తుల'ని అనుమానం వచ్చినవారిని తీవ్రంగా కొట్టి, వారి గుడిసెలకు నిప్పంటించారు. దాంతో బిహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది ప్రాణభయంతో స్వస్థలాలకు తరలిపోయారు. ఆలస్యంగానైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని భరోసా ఇచ్చాకే పరిస్థితి చక్కబడింది. ఒడిశాలో రౌడీ మూకల ఆగడాలపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండటమే కాదు... తనవంతుగా వేధింపులకు దిగుతోంది. ఇది సరికాదు. వలసలు నిజానికి జనాగ్రహం నుంచి పాలకుల్ని కాపాడే రక్షాకవచాలు. కడుపు మండిన వారు ప్రభుత్వాలపై ఆగ్రహం వ్యక్తం చేయకుండా, తమ దురదృష్టాన్ని నిందించుకుంటూ వేరేచోటకు వలసపోవడంలో అభ్యంతరం ఎందుకుండాలి? దేశభక్తి గురించి లెక్చర్లిస్తూ పక్క రాష్ట్రం నుంచి వచ్చినవారిని విదేశీయులుగా ముద్రేయటం సిగ్గనిపించటం లేదా? ఒడిశా నుంచి కూడా లక్షల మంది వలసపోతుంటారు. ఈ చీడ విస్తరిస్తే అన్ని రాష్ట్రాల వారికీ పరాయి రాష్ట్రాల్లో ఇదే దుఃస్థితి తలెత్తదా? ఈ పోకడలు సమైక్య భారత్ భావనకు ముప్పు కలిగించవా? ఒడిశా పాలకులు ఆలోచించాలి.

# వెనిజులాపై ట్రంప్ పంజా

మొన్నటివరకూ నోబెల్ శాంతి బహుమతి కోసం తెగ తాపత్రయపడిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇప్పుడు యుద్ధవీరుడి అవతారమెత్తారు. మాదకద్రవ్యాల అడ్డాగా మారి అమెరికా వినాశనానికి కంకణం కట్టుకున్నదని ఆరోపిస్తూ దక్షిణ అమెరికా దేశమైన వెనిజులాపై కత్తులు నూరుతున్నారు. అక్కడ 'కార్టెల్ ఆఫ్ సన్స్' అనే అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఉన్నదని ప్రకటించి, దాన్ని నిషేధించారు. అదంతా అబద్ధమని వెనిజులా చెబుతోంది. మొన్న ఆగస్టు నుంచి కరీబియన్ దీవులకు 10,000 మంది సైనికులనూ, అతి పెద్ద విమాన వాహక నౌకనూ, క్షిపణులు వగైరా ఆయుధ సామగ్రినీ తరలించిన అమెరికా ఆ మరుసటి నెల 2న వెనిజులా నుంచి పోతున్న పడవలపై దాడి చేసి 11 మందిని హతమార్చింది. ఇవి మాదకద్రవ్యాలు తరలిస్తున్నాయని ఆరోపించింది. ఆ సాకుతోనే 22 దాడుల్లో 83 మంది ప్రాణాలు తీసింది. ఇందులో ఏ ఉదంతానికీ అమెరికా దగ్గర సాక్ష్యాధారాలు లేవు. ఈమధ్య వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోకు ట్రంప్ ఫోన్ చేసి అధికారం వదిలిపెట్టి దేశం వదిలి పారిపోవాలని హెచ్చరించారు. వెనిజులా గగనతలాన్ని మూసివేసినట్టు ప్రకటించారు. తాజాగా బయటపడిన వీడియో ట్రంప్ ప్రభుత్వ హంతక మనస్తత్వాన్ని తెలియ జేస్తోంది. దాడిలో పడవలోని 9 మంది ప్రయాణికులు చనిపోగా, ఇద్దరు బతికి బయట పడ్డారు. వెనువెంటనే మళ్లీ దాడిచేసి ఆ ఇద్దర్నీ కూడా చంపేశారు. మొదట్లో ఆ దాడి గురించి అతిశయోక్తులు చెప్పిన ట్రంప్, వీడియో బయటపడగానే స్వరం మార్చారు. పడవలోని వారందరినీ చంపేయమని రక్షణమంత్రి పీట్ హెగ్సెత్ ఆదేశించటం వల్లే ఇలా చేశామని సైనికాధికారులు చెబుతుండగా, అలా చెప్పలేదని హెగ్సెత్ అంటున్నారు. అది తప్పేనన్నట్టు ట్రంప్ సంజాయిషీ ఇస్తున్నారు. ఈ ఉదంతంపై రిపబ్లికన్లలోనే విభేదాలు బయల్దేరాయి. ప్రతినిధుల సభ అనుమతి లేకుండా దండయాత్రకు అసలు ఎలా దిగుతారంటూ డెమోక్రాట్లు, రిపబ్లికన్లు నిలదీస్తున్నారు. ఈ వ్యవహారంలో దర్యాప్తు మొదలుకాబోతోంది. సంక్షోభాన్ని సృష్టించటం, ఒక సార్వభౌమాధికార దేశం ప్రమాదకరంగా పరిణమించిందని ఆరోపించటం, ఆ సాకుతో దురాక్రమణకు ప్రయత్నించటం అమెరికాకు అలవాటు. వేరే దేశం గగనతలాన్ని మూసేసినట్టు చెప్పటం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధం. సమస్యలుంటే, సాక్ష్యాధారాలుంటే దౌత్యపరంగా పరిష్కరించు కోవటానికి ప్రయత్నించాలి. నిజానికి వెనిజులాపై అమెరికా కడుపుమంట ఈనాటిది కాదు. అక్కడి భూగర్భంలో చమురు, సహజవాయు నిక్షేపాలు, వజ్రాలు, బంగారం వగైరాలున్నాయి.

బహుళజాతి సంస్థల ద్వారా వాటిని కైంకర్యం చేస్తూ వచ్చిన అమెరి కాకు 1999లో తొలిసారి హ్యూగో చావెజ్ రూపంలో



ఆటంకం ఎదురైంది. ఆయన అధికారంలోకొచ్చిన వెంటనే దాన్నంతటినీ ఆపేశారు. అప్పటినుంచి ఏదో వంకన వెనిజులాను హస్తగతం చేసుకోవాలని అమెరికా ప్రయత్నిస్తోంది. చావెజ్ అనారోగ్యంతో మరణించాక 2013లో అధికారంలోకొచ్చిన మదురోను ఇబ్బందిపెట్టని రోజంటూ లేదు. క్రితంసారి ఏలుబడిలో ట్రంప్, వెనిజులా నుంచి పారిపోయివచ్చిన జువాన్ గైదోను దేశాధ్యక్షుడిగా ప్రకటించి భంగపడ్డారు. అక్కడ జరిగిన ఎన్నికలు అప్రజాస్వామికమంటూ విరుచుకుపడ్డారు. ఇప్పుడు ఆ గైదో ఏమయ్యాడో తెలియదు. ఈసారి మాదక ద్రవ్యాల సాకుతో కత్తిగట్టారు. ట్రంప్‌కు మాదకద్రవ్యాలు అరికట్టే ఉద్దేశం ఉందా? ఉంటే కొకైన్ తరలింపు కేసులో నిరుడు అమెరికా కోర్టు 45 ఏళ్ల శిక్ష విధించిన హొండురస్ మాజీ అధ్యక్షుడు జువాన్ ఓర్లాండోకు క్షమాభిక్ష పెడతామని గతవారం ట్రంప్ ఎలా చెప్పగలిగారు? వెనిజులాపై సైనిక చర్యకు 70 శాతం మంది అమెరికన్లు వ్యతిరేకమని సీబీఎస్ సర్వే వెల్లడించింది. సైనిక జోక్యం పేరిట ఇప్పటికే అమెరికా ఆర్థిక వ్యవస్థ గుల్లయిందని, వాటి జోలికి పోవద్దని మెజారిటీ అమెరికన్లు కోరుకుంటున్నారు. నిజానికి అలాంటి హామీతోనే ట్రంప్ అధికారంలోకొచ్చారు. ఇప్పుడు అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేస్తానంటూనే మరో యుద్ధానికి అంకురార్పణ చేస్తున్న ట్రంప్ పోకడ ప్రమాదకరం. అమెరికాకు మాత్రమే కాదు, ప్రపంచానికే ఇది పెను ముప్పు. దీన్ని తక్షణం కట్టిపెట్టాలి.

ఇరాన్‌పై యుద్ధం... ట్రంప్ నిర్ణయంతో

# అమెరికాలో రాజకీయ దుమారం

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు

దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి

కాంగ్రెస్ ఆమోదం లేకుండానే ట్రంప్ నిర్ణయం

ట్రంప్ పై సెనేటర్ల విమర్శలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న సంచలన నిర్ణయంతో మధ్యప్రాచ్యం ఒక్కసారిగా భగ్గుమంది. ఇరాన్‌లో పాలన మార్పు లక్ష్యంగా ఆ దేశంపై భారీ సైనిక దాడులకు ట్రంప్ ఆదేశించారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన ఈ భీకర దాడుల్లో ఇరాన్ సర్వోన్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ సహా పలువురు ఉన్నతాధికారులు మరణించారు. ఈ పరిణామంతో ఆగ్రహించిన ఇరాన్ తక్షణమే ప్రతీకార దాడులకు దిగడంతో మధ్యప్రాచ్యంలో పూర్తిస్థాయి యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్ దాడుల్లో ఇప్పటికే ముగ్గురు అమెరికా సైనికులు మరణించినట్లు సమాచారం.

ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. అయితే, ఈ దాడుల కోసం అధ్యక్షుడు ట్రంప్ కాంగ్రెస్ అనుమతి తీసుకోకపోవడం అమెరికాలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. డెమోక్రాట్లతో పాటు సొంత రిపబ్లికన్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు కూడా ట్రంప్ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని, చట్టవిరుద్ధ యుద్ధమని వారు ఆరోపిస్తున్నారు.

"ఇది అమెరికా కాంగ్రెస్‌పై జరిగిన దాడి. ఎలాంటి తక్షణ ముప్పు లేనప్పుడు అధ్యక్షుడు చట్టవిరుద్ధంగా యుద్ధం ప్రకటించారు. గతంలో జార్జ్ డబ్ల్యూ బుష్ కాంగ్రెస్‌తో సంప్రదించే నిర్ణయం తీసుకున్నారు" అని కాలిఫోర్నియా డెమోక్రాట్ ప్రతినిధి రో ఖన్నా తీవ్రంగా విమర్శించారు. కెంటకీ రిపబ్లికన్ ప్రతినిధి థామస్ మాసీ, సెనేటర్ రాండ్ పాల్ వంటి వారు కూడా ఈ యుద్ధానికి వ్యతిరేకంగా గళం విప్పారు. యుద్ధం ప్రకటించే అధికారం కేవలం కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని, ఇది 'అమెరికా ఫస్ట్' విధానం కాదని వారు స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యకు వ్యతిరేకంగా ఓటింగ్ జరపాలని, ఇందుకోసం కాంగ్రెస్‌ను తక్షణమే సమావేశపరచాలని పలువురు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వారం మధ్యలో దీనిపై ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. అయితే, స్పీకర్ మైక్ జాన్సన్, సెనేట్ మెజారిటీ లీడర్ జాన్ థూన్ వంటి రిపబ్లికన్ అగ్ర నాయకులు ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించారు. అధ్యక్షుడికి రాజ్యాంగబద్ధంగా ఈ అధికారం ఉందని వారు వాదిస్తున్నారు. మరోవైపు, ఇరాన్ తన ప్రతీకార దాడులను ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై విస్తరిస్తుండటంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి.

# ఆరోగ్య బీమా రంగం... చైనా కంటే వెనుకబడి ఉన్న భారత్!

భారత్‌లో 50 శాతం ఇన్సూరెన్స్ సంస్థలే కస్టమైజేషన్ సపోర్ట్ ఇస్తున్న వైనం

చైనాలో ఇది 92 శాతంగా ఉందని ఏయాన్ నివేదిక వెల్లడి

దేశంలో వేగంగా పెరుగుతున్న టెలిహెల్త్ సేవల వినియోగం

అవగాహన లోపం, ధరల విషయంలో ఇంకా సవాళ్లు ఉన్నాయి



భారతదేశంలో హెల్త్ ఇన్సూరెన్స్ రంగం వేగంగా డిజిటలైజ్ అవుతున్నప్పటికీ, క్లయింట్లకు అవసరమైన విధంగా సేవలందిచడంలో (కస్టమైజేషన్) ఇంకా వెనుకబడే ఉందని ప్రముఖ సంస్థ 'ఏయాన్' తన తాజా నివేదికలో వెల్లడించింది. సోమవారం విడుదలైన ఈ నివేదిక ప్రకారం.. 1,000 కంటే ఎక్కువ ఉద్యోగులున్న సంస్థలకు కస్టమైజేషన్ సపోర్ట్ అందించడంలో చైనాలోని 92 శాతం బీమా సంస్థలతో పోలిస్తే, భారత్‌లో కేవలం 50 శాతం సంస్థలు మాత్రమే ముందంజలో ఉన్నాయి.

భారత హెల్త్ ఇన్సూరెన్స్ రంగం కవరేజీని విస్తరిస్తున్నప్పటికీ.. అవగాహన లేకపోవడం, సేవల ప్రమాణాలు, సామాన్యులకు అందుబాటు ధరలు వంటి విషయాల్లో ఇంకా సవాళ్లను ఎదుర్కొంటోందని నివేదిక పేర్కొంది. దీనిపై ఏయాన్ ఏపీఏసీ వెల్బీయింగ్ సొల్యూషన్స్ హెడ్ సూసన్ ఫ్యానింగ్ మాట్లాడుతూ, "భారత హెల్త్ ఇన్సూరెన్స్ మార్కెట్ ప్రస్తుతం అత్యంత కీలక దశలో ఉంది. యజమానులు, ఉద్యోగుల నుంచి అంచనాలు పెరుగుతున్నాయి. ఖర్చులను అదుపులో ఉంచుతూనే, మెరుగైన ఫలితాలను అందించేందుకు బీమా సంస్థలు వినూత్న మార్గాలను ఎంచుకోవాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు.

దేశంలో టెలిహెల్త్ సేవలు బాగా విస్తరించాయని, సర్వే చేసిన వాటిలో 83 శాతం బీమా సంస్థలు జనరల్ ఫిజీషియన్ కన్సల్టేషన్లు, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ, ఈ-ప్రిస్క్రిప్షన్ వంటి సేవలను అందిస్తున్నాయని రిపోర్ట్ తెలిపింది. అయితే, వీటి వల్ల అవుతున్న ఖర్చు ఆదా మాత్రం చాలా తక్కువగా (1.1 నుంచి 1.5 శాతం మాత్రమే) ఉందని పేర్కొంది.

అలాగే, 67 శాతం సంస్థలు ఫోన్, ఆన్‌లైన్ ద్వారా ఇంగ్లీష్, హిందీతో పాటు ప్రాంతీయ భాషల్లోనూ ఎంప్లాయీ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ (ఈఏపీ) సేవలను అందిస్తున్నాయని, అయితే వీటి వినియోగం ఇంకా పెరగాల్సి ఉందని నివేదిక స్పష్టం చేసింది. మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత పెరుగుతున్న తరుణంలో, స్థానిక అవసరాలకు తగ్గట్టుగా మార్పులు చేస్తేనే మెరుగైన ఫలితాలు ఉంటాయని సూచించింది.

## చైనా వారిని తినేస్తుంది : కెనడాపై ట్రంప్ ఆగ్రహం

వాషింగ్టన్ : గ్రీన్ ల్యాండ్ పై తాను ప్రతిపాదించిన 'గోల్డెన్ డోమ్' క్షిపణి రక్షణ ప్రాజెక్టును తిరస్కరించినందుకు కెనడాపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా మద్దతుగల భద్రత కంటే.. చైనాతో సన్నిహిత సంబంధాలను పెట్టుకుంటున్నందుకు కెనడాపై ట్రంప్? బెదిరింపులకు దిగారు. 'బీజింగ్ సంవత్సరం లోపు వారిని తినేస్తుంది' అని హెచ్చరించారు. కాగా, గోల్డెన డోమ్ కెనడాను రక్షిస్తుంది. అయినప్పటికీ గ్రీన్ ల్యాండ్ పై గోల్డెన్ డోమ్ నిర్మించడాన్ని కెనడా వ్యతిరేకిస్తుంది. దీనికిబదులుగా వారు చైనాతో వ్యాపారం చేయడానికి సిద్ధపడ్డారు. ఏడాదిలోపే చైనా వారిని తినేస్తుంది అని ట్రంప్ ట్రూత్ సోషల్ పోస్టులో కెనడాను హెచ్చరించారు. జనవరి 17న కెనడా ప్రధాని మార్క్? కార్నీ చైనాతో కొత్త వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. ఈ ఒప్పందం కెనడియన్? వ్యాపారాలు, కార్మికులకు మార్కెట్లను తెరుస్తుందని కార్నీ అన్నారు. అమెరికాతో కాకుండా.. చైనాతో వాణిజ్య ఒప్పందాలకు సిద్ధమవడం వల్ల కెనడాపై ట్రంప్? తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది

స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందని ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అక్కడి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సిఎం మాట్లాడుతూ.. ఏడాది క్రితం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ప్రారంభించామన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, మన జీవన విధానం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలని హితవు పలికారు. చెడు ఆలోచనలతో నేరస్థులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశామన్నారు. స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. మార్చిలోపు కోటి 12 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామని చంద్రబాబు చెప్పారు. చెత్త నుంచి కరెంట్? తయారు చేసే ప్రాజెక్టులు విశాఖ, గుంటూరులో వచ్చాయని తెలిపారు. కర్నూలు, రాజమహేంద్రవరం, కడప, నెల్లూరులో వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. వారానికి ఒకసారి స్వచ్ఛ రథాలు వచ్చేలా చేస్తున్నామన్నారు. చెత్త తీసుకుని తిరిగి నిత్యావసర వస్తువులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 2018లోనే రాష్ట్రాన్ని ఓడిఎఫ్? గా తయారు చేశామన్నారు. ఇప్పుడు ఓడిఎఫ్? ప్లస్? దిశగా వెళుతున్నామని చంద్రబాబు అన్నారు.

# ఈక్వెడార్ అడవుల్లో అందాల పక్షి ఆఖరి పోరాటం



అండీస్ పర్వతాల దట్టమైన పొగమంచులో, మేఘాలను తాకే ఎత్తయిన అడవుల మధ్య ఓ అపురూపమైన అందాల జీవి ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతోంది. అది ఒక అద్భుతమైన తేనె పిట్ట (హమ్మింగ్ బర్డ్). దాని పేరు 'బ్లాక్?--బ్రెస్టెడ్ పఫ్ లెగ్?'. కేవలం 9 సెంటీమీటర్ల పొడవుండే ఈ చిన్ని పిట్టను చూస్తే ప్రకృతి ఒక అందమైన కళాఖండాన్ని సృష్టించిందా.. అనిపిస్తుంది. ఈక్వెడార్? రాజధాని క్విటోకు చిహ్నమైన ఈ హమ్మింగ్ బర్డ్? (తేనె పిట్ట), ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర స్థాయిలో అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా నిలిచింది.

**ప్రమాదంలో 'చిన్నారి దేవతలు'**

ఈ పక్షిని చూడగానే అందరినీ ఆకట్టుకునేది.. దాని కాళ్ల చుట్టూ ఉండే తెల్లటి మెత్తని ఈకలు. అవి చిన్నారి పిట్ట 'నిక్కరు'వేసుకున్నట్లు అనిపిస్తాయి. కాంస్య--పచ్చ రంగులో మెరిసిపోయే రెక్కలతో ఇది అడవిలో ఒక ఎగిరే మణిలా కనిపిస్తుంది. అందుకే దీనిని అండీస్? పర్వతాల 'చిన్నారి దేవత'అని పిలుచుకుంటారు.

**వందల్లో మిగిలిన పక్షులు**

దురదృష్టవశాత్తూ, ఈ అందమైన పక్షులు ఇప్పుడు ప్రపంచం మొత్తం మీద కేవలం 150 నుండి 200 లోపు మాత్రమే మిగిలి ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం మనిషి స్వార్థమే.. పశువుల మేత, వ్యవసాయం కోసం అడవులను నరికేయడంతో ఈ పిట్టలకు గూడు లేకుండా పోతోంది. ఇవి సముద్ర మట్టానికి సుమారు 3,500 మీటర్ల ఎత్తులో ఉండే నిర్దిష్టమైన అడవుల్లోనే బతకగలవు. ఆ ప్రాంతాలే ఇప్పుడు వ్యవసాయ భూములుగా మారిపోతున్నాయి.

**ఊపిరి నిలిపే 'యానకోచా రిజర్వ్?'**

ఈ పక్షులను కాపాడేందుకు 'జోకోటోకో ఫౌండేషన్?'25 ఏళ్ల క్రితం 'యానకోచా రిజర్వ్?'ను ఏర్పాటు చేసింది. 'మేము కేవలం ఒక పక్షిని మాత్రమే కాదు, ఒక అద్భుతమైన పర్యావరణ వ్యవస్థనే కాపాడుతు న్నాం'.. అని పర్యావరణవేత్త పావలా విల్లాల్బా స్పష్టం చేశారు. ప్రస్తుతం పిచించా అగ్నిపర్వత వాలు ప్రాంతాల్లో ఈ అడవులను మళ్లీ పెంచేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# ఈ మండలి శాంతికేనా!



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎట్టకేలకు తన మనోభీష్టాన్ని నెరవేర్చుకున్నారు. గాజాలో 'శాంతి నెలకొల్పడమే' లక్ష్యంగా 19 సభ్యదేశాలతో 'శాంతిమండలి' ఏర్పాటైె నట్టు గురువారం ప్రకటించారు. అర్జెంటీనా మొదలుకొని వియత్నాం, పాకిస్తాన్? వరకూ పోటీ పడి ఇందులో సభ్యత్వం తీసుకోగా, ఈ అర్థరహిత విన్యాసానికి మన దేశందూరంగా ఉండి మంచి పని చేసింది. అమెరికా చిరకాల సన్నిహిత దేశాలు బ్రిటన్, ఫ్రాన్స్, నార్వే, స్వీడన్, స్లొవేనియాలు ఇందులో చేరబోమని ప్రకటిస్తే, మనతోపాటు రష్యా, చైనా, జర్మనీ, యూరోపియన్? యూనియన్ (ఈయూ), సింగపూర్ వగైరాలు తటస్థంగా ఉండి పోయాయి. అమెరికా ప్రత్యక్ష, పరోక్ష సహాయ సహకారాలతో రెండేళ్ల పాటు గాజాలో నరమేధం సాగించిన ఇజ్రాయెల్? సైతం 'తగుదునమ్మా' అంటూఇందులో చేరటం కొసమెరుపు. 'నాకు నోబెల్? శాంతి బహుమతి రాలేదు గనుక, ఇకపై శాంతి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు' అని ప్రకటించిన ట్రంప్, వారం తిరిగేసరికల్లా అంత ర్జాతీయ శాంతిదూత అవతారం ఎత్తడం ఒక వైచిత్రి. భద్రతామండలి తన 70 ఏళ్ల చరిత్రకు కళంకం తెచ్చుకునే విధంగా గత నవంబర్?లో గాజా శాంతికి అగ్రరాజ్యాలు చొరవచూపాలని కోరుతూ ఆమోదించిన తీర్మానాన్ని అడ్డుపెట్టుకుని ట్రంప్? ఈ చర్యకు సాహసించారు. రష్యా, చైనాలు వీటో చేసివుంటే ఆ తీర్మానానికి ఆమోదముద్ర పడేదికాదు. కానీ గైర్హాజరుతో సరిపెట్టి ఈ వైపరీత్యానికి వారూ తోడ్పడ్డారు. దురాక్రమణలు, నరమేధాలు, ఊచకోతలు, సైనిక కుట్రలు తదితరాలను ఎదుర్కొనటానికి అంతర్జాతీయంగా ఆమోదించిన అనేక చట్టాలున్నాయి. వాటిల్లో ఏ చట్టాలు విఫలమైనాయని, ఎలాంటి ప్రయత్నాలు చేసిందని నవంబర్? తీర్మానాన్ని ఆమోదించాల్సి వచ్చిందో భద్రతామండలి చెప్పాలి. గాజాలో అకారణంగా, అన్యాయంగా వేలాదిమందిని హతమారుస్తుంటే, విధ్వంసకాండను కొనసాగిస్తుంటేకంటితుడుపు ప్రకటనలు చేయటం మినహా, ఆ సంస్థ పక్షాన జరిగిన యత్నాలేమీ లేవు. కానీ అకృత్యాలకు పాల్పడినవారికే దాన్ని ఉద్ధరించేందుకు లైసెన్సునిచ్చింది. ఈ'శాంతిమండలి' అమెరికా కోసం కాదు... ఏకంగా ప్రపంచ ఉద్ధరణకేనని దావోస్? లోట్రంప్? ఘనంగా ప్రకటించుకున్నారు. గాజాలో శాంతి నెలకొల్పగానే అది ప్రపంచంలోని ఇతర ఘర్షణలపై దృష్టిసారిస్తుందని కూడా ఆయన చెబుతున్నారు. ఐక్యరాజ్యసమితి, భద్రతామండలి ఎంతగా విఫలమైనా, వాటికి ఉజ్వలమైన చరిత్ర ఉంది. రెండో ప్రపంచయుద్ధం మానవాళికి తెచ్చిపెట్టిన లాంటి ఉత్పాతం భవిష్యత్తులో ఎన్నడూ సంభవించనీయబోమని వాగ్దానం చేస్తూ అవి ఆవిర్భవించాయి. కానీ ఇప్పుడు పుట్టుకొచ్చిన 'శాంతిమండలి' ట్రంప్? అల్లుడు, రియల్? ఎస్టేట్ వ్యాపారి జేర్డ్ కుష్నెర్ మానసపుత్రిక. 3,000 కోట్ల డాలర్ల వ్యయంతో గాజా సాగరతీరాన కళ్లు చెదిరే భవంతులు, రిక్రియేషన్? క్లబ్?లు, క్యాసినోలు నిర్మించాలని ఆయనగారి తపన. తరతరాలుగా పేదరికంలో మగ్గిన పాలస్తీనియన్లు ఈ అభివృద్ధి చూసి మూర్ఛపోతారని ట్రంప్? చెబుతున్నారు. శాంతిమండలిలో చేరిన నెతన్యాహూ అంతర్జాతీయ క్రిమినల్? కోర్టులో యుద్ధనేరారోపణలు ఎదుర్కొంటున్నారు. స్విట్జర్లాండ్?లో అడుగుపెడితే అరెస్టవుతానని తెలిసి ఈ సంబరానికి దూరంగా ఉండిపోయారు. నిర్మానుష్యమైన తూర్పు జెరూసలేంలోని ఐక్యరాజ్యసమితి సహాయసంస్థ భవనాన్ని బుల్?డోజర్లతో నేలమట్టం చేయించిన మర్నాడే ఆయన 'శాంతిమండలి'లో చేరటం గమనార్హం.

## జాతీయ బాలికా దినోత్సవం

# ఆ స్ఫూర్తి ఆకాశమంత

'జస్ట్ రిటైర్డ్ స్టార్' అంటున్నారు సునీతా విలియమ్స్? అభిమానులు. అరవై సంవత్సరాల సునీత జీవితంలో విలువైన అంతరిక్ష అనుభవాలు ఎన్నో... ఎన్నెన్నో! అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్?ఎస్?) ప్రారంభ రోజుల నుంచి వివిధ మిషన్?ల వరకు... అంతరిక్ష ప్రయాణంలో కీలకమైన ముందడుగులను, మానవులకు అంతరిక్షం ఎలా అందుబాటులోకి వచ్చిందో చూసిన అపురూప కాలానికి సునీత విలియమ్స్? కేంద్రబిందువుగా నిలిచారు. నేడు జాతీయ బాలికా దినోత్సవం. కోట్లాదిమంది బాలికలకు స్ఫూర్తినిచ్చే అపూర్వ శక్తి సునీత విలియమ్స్? జీవితానికి ఉంది. శాస్త్రసాంకేతిక విషయాలే కాదు మధుర గాయకుడు మహ్మద్? రఫీ పాట నుంచి మలబారు అందాల వరకు మాట్లాడే సునీత విలియమ్స్? అంతరంగం ఆమె మాటల్లోనే... బాగా కష్టపడాలనే తపన ఉన్న, సృజనాత్మకత, తెలివితేటలు మూర్తీభవించిన వ్యక్తులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నాకు లభించిన అదృష్టం అని నా భర్త చెబుతుంటారు. అది నిజం. నేను పదవీ విరమణ చేసినప్పటికీ చాలా బిజీగా ఉండడం వల్ల ఆ భావన కలగడం లేదు. నా బాధ్యతలను తదుపరి తరానికి అప్పగించాల్సిన సమయం వచ్చింది.

**అరరే... మిస్సవుతున్నానే!**

నాకూ ఫోమో (ఫియర్ ఆఫ్ మిస్సింగ్ ఔట్) ఉంది! ఆర్టెమిజ్? ప్రోగ్రామ్? కింద చేపడుతున్న రాబోయే మూన్? మిషన్? నాకు 'ఫోమో'లాంటిది. చంద్రుడి మీదికి వెళ్లాలని ఎవరికి మాత్రం ఉండదు? అసలు నేను 'నాసా'లో చేరాలనుకోవడానికి ప్రధాన కారణం అదే. అందువల్ల నాకు ఖచ్చితంగా 'ఫోమో' ఉంటుంది. మూన్? మిషన్?లో భాగమైన నా స్నేహితులు అదృష్టవంతులు. వారి ప్రయాణాన్ని చూడడానికి నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను.

**అంతరిక్షం టు లోక సంచారం**

ప్రతి ఒక్కరికి తమకు నచ్చిన ప్రదేశం ఒకటి ఉంటుంది. నా విషయానికి వస్తే నాకు అత్యంత ఇష్టమైన ప్రదేశం అంతరిక్షం. మరి ఆ తరువాత? అంతరిక్షం తరువాత భూమిపై ఉన్న అందమైన, అద్భుతమైన ప్రదేశాల గురించి తెలుసుకున్నాను. నా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన సమయం వచ్చేసింది. భారతదేశమంతటా పర్యటించాలనుకుంటున్నాను. ఆ ప్రదేశాలలో కేరళ ఒకటి.

**టాప్ గన్...ఇన్ స్పిరేషన్**

ఇన్?స్పిరేషన్? ఎక్కడి నుంచైనా రావచ్చు... అది హాలీవుడ్? అయినా కావచ్చు! అవును... హాలీవుడ్? సినిమా 'టాప్? గన్?' ప్రభావం నాపై ఉండడం వల్లే తొలిసారిగా జెట్?లు నడపాలనుకున్నాను. అయితే నేను హెలికాప్టర్? పైలట్?గా మారాను. ఇరవై ఏళ్ల వయస్సులో టెస్ట్? పైలట్?కు హాజరైన తరువాత, అక్కడ వ్యోమగాములను కలిసిన తర్వాతే వారికి ఉన్న అర్హతలలో కొన్ని నాకు ఉన్నాయనిపించింది. 'ఇది నేను ఎంచుకోవాల్సి దారి' అని అప్పుడే బలంగా అనిపించింది.



**వినాయకుడి ఆశీర్వాదం**

నా భారతీయ వారసత్వ సంపదపై నాకు చాలా గౌరవం ఉంది. దానిలో కొంత భాగాన్ని వివిధ రూపాల్లో అంతరిక్షంలోకి తీసుకువెళ్లినందుకు సంతోషంగా ఉంది. గణేష్? ఎప్పుడూ మా ఇంట్లోనే ఉంటాడు. నేను నివసించిన ప్రతిచోటా గణేష్? ఉన్నాడు. అందుకే నాతోపాటు అంతరిక్షంలోకి రావాల్సిందే అనుకున్నాను. ఇక భారతీయ ఆహారం విషయానికి వస్తే... ఎంత తిన్నా తనివి తీరదు. భారతీయ ఆహారం తినబోయే ముందు చాలా ఉత్సాహంగా ఉంటుంది. ఆ ఉత్సాహంతోనే అంతరిక్షంలో నా వెంట కొన్ని సమోసాలు ఉండేలా చూసుకోవాల్సి వచ్చింది!

నమ్మలేదు... కాని అది నిజం!

**నా మొదటి అంతరిక్ష యాత్ర సందర్భంగా...**

'భారత్?లోని ప్రజలు నువ్వు సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థించారు' అని నాన్న చెప్పినప్పుడు నేను మొదట నమ్మలేదు. 'అలా జరిగే అవకాశం లేదు' అని కూడా అన్నాను. అయితే దినపత్రికలలో వచ్చిన కథనాలు చదివినప్పుడు నాన్న చెప్పింది అక్షరాలా నిజమని తెలుసుకున్నాను. నా స్నేహితురాలు ఒకరు హిమాలయాల్లోని ఒక స్కూల్?లో ఉండేది. ఆమె నాతో... 'నీ ఫోటో స్కూల్?లో ఉంది' అని చెప్పింది. భారతదేశం నన్ను తన కుమార్తెగా స్వీకరించడం నాకు హృద్యంగా, సంతోషంగా అనిపించింది.

**ఎలాంటి పుస్తకాలు ఇష్టమంటే...**

నా జీవితంలో శునకాలకు అధిక ప్రాధాన్యత ఉంది. 2017లో గోర్బి (శునకం పేరు) నాకు దూరమైనప్పుడు చాలా బాధపడ్డాను. నేను అంతరిక్షంలో ఉన్నప్పుడు, ఒక కార్గో నౌకలో నాకు ప్రియమైన శునకాల త్రీడీ--ప్రింటెడ్? మీనియేచర్?లను పంపించారు. వాటిని చూసినప్పుడు ఎంతో సంతోషంగా అనిపించింది. పుస్తకాలు చదవడం ఇష్టం. అయితే చిన్నప్పుడు సైన్స్? ఫిక్షన్? పుస్తకాల కంటే జంతువులు, మిస్టీరియస్? కథల పుస్తకాలు ఎక్కువగా చదివే అలవాటు ఉండేది. ఇప్పుడు మాత్రం చరిత్ర, కాల్పనిక చరిత్ర పుస్తకాలు అంటే ఇష్టం. స్లోవేనియన్? సంస్కృతిని పరిచయం చేసే నవల ఒకటి ప్రస్తుతం చదువుతున్నాను.

**బార్ బార్ దిన్ యే ఆయే!**

' తన 59 పుట్టిన రోజు సందర్భంగా ప్రముఖ మ్యూజిక్? కంపెనీ 'సారెగామా' నుంచి ప్రత్యేక బహుమతిని అందుకున్నారు సునీతా విలియమ్స్?. లెజెండరీ గాయకుడు మహ్మద్? రఫీ ప్రసిద్ధ పాట 'బార్? బార్? దిన్? యే ఆయే' (ఈరోజు మళ్లీ మళ్లీ రావాలి)తో ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసింది. ఆమెకు పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియజేయడానికి సంగీతకారులు, గాయకులతో ప్రముఖ బృందాన్ని ఏర్పాటు చేసింది. 'రండి... అతి పెద్ద ఐకాన్?లతో కలిసి పాడుదాం. అంతరిక్షంలో ఉన్న సునీతా విలియమ్స్?కు మనం అందరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేద్దాం' అనే కాప్షన్?తో ఇన్?స్టాగ్రామ్?లో ఎట్టింది సారెగామా. ' ఆస్ట్రోనాట్?గా సుపరిచితురాలైన సునీతా విలియమ్స్? అథ్లెట్? కూడా..రన్నింగ్, స్విమ్మింగ్, ట్రయాథాన్స్, విండ్?సర్ఫింగ్, స్నో బోర్డింగ్, బౌ హంటింగ్, రాక్? క్లైంబింగ్? అంటే ఇష్టం. స్పేస్?లో మారథాన్? చేసిన తొలి వ్యక్తిగా రికార్డ్? సృష్టించారు. ఇక సంగీతం విషయానికి వస్తే గిటార్? వాయించడంలో సునీత విలియమ్స్?కు ప్రావీణ్యం ఉంది.

# మహేశ్ బాబు 'వారణాసి'కి సంబంధించిన కీలక విషయాన్ని లీక్ చేసిన ప్రియాంక చోప్రా

'వారణాసి'లో కీలకపాత్ర పోషిస్తున్న ప్రియాంక చోప్రా

త్వరలో అంటార్కిటికాలో కలుద్దామంటూ మహేశ్ కు ట్వీట్


'వారణాసి' తదుపరి షెడ్యూల్ అంటార్కిటికాలో అనే విషయం లీక్






గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ది బ్లఫ్' ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో ప్రియాంక నటనపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఈ సినిమాపై దర్శక దిగ్గజం రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రశంసల వర్షం కురిపించారు. రాజమౌళి తన ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ... ప్రియాంక ఒకే సమయంలో సున్నితత్వాన్ని, తీవ్రమైన శక్తిని ప్రదర్శించగల అరుదైన నటి అని, 'ది బ్లఫ్'లో ఆమె చేసిన యాక్షన్ స్టంట్స్ అద్భుతమని కొనియాడారు. అటు మహేశ్ బాబు సైతం ఈ చిత్రాన్ని అద్భుతమైన యాక్షన్ ఎమోషన్స్ ఉన్న చిత్రంగా అభివర్ణిస్తూ, ప్రియాంక నటన సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లిందని అభినందించారు. అయితే, ఈ ట్వీట్‌కు ప్రియాంక చోప్రా ఇచ్చిన రిప్లై అసలైన సంచలనానికి తెరలేపింది. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు నటిస్తున్న ప్రతిష్ఠాత్మక అడ్వెంచర్ మూవీ 'వారణాసి'లో ప్రియాంక 'మందాకిని' అనే కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మహేశ్ అభినందనలకు కృతజ్ఞతలు చెబుతూ... "థాంక్యూ మై ఫ్రెండ్.. త్వరలోనే అంటార్కిటికాలో కలుద్దాం" అంటూ ఆమె బదులిచ్చింది. ఈ కామెంట్‌తో 'వారణాసి' తదుపరి షెడ్యూల్ మంచు ఖండమైన అంటార్కిటికాలో జరగబోతోందని ఆమె అధికారికంగా ధృవీకరించినట్లయింది. అంటార్కిటికాలో షూటింగ్ జరుపుకోనున్న తొలి భారతీయ చిత్రంగా 'వారణాసి' చరిత్ర సృష్టించబోతోంది. అత్యంత కఠినమైన వాతావరణంలో జక్కన్న ప్లాన్ చేస్తున్న ఈ యాక్షన్ అడ్వెంచర్ కోసం ఫ్యాన్స్ ఇప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# స్పిరిట్ హీరోయిన్ ఎనర్జీ బూస్టర్ ఇదే...



ప్రస్తుతం ఈమె ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి గంగా దర్శకత్వంలో రూపొందుతున్న స్పిరిట్ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే స్పిరిట్ సినిమా షూటింగ్ కార్యక్రమాలు లాంచనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై సినిమాను ప్రారంభించారు. గత సంవత్సర కాలంగా ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా ప్రారంభం కావడంతో తృప్తి డిమ్రి కూడా సంతోషం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో తృప్తి డిమ్రి... వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉండే తృప్తి డిమ్రి మరోవైపు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్గా అభిమానులతో టచ్ లో ఉంటుంది. ఎప్పటికప్పుడు తన అందమైన ఫోటోలను షేర్ చేయడం మాత్రమే కాకుండా తన రొటీన్ లైఫ్ ఫోటోలను వీడియోలను అభిమానులతో పంచుకోవడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా తన ఎనర్జీ బూస్టర్ అంటూ ఒక చిన్న వీడియోని షేర్ చేసింది. మనలో చాలా మందికి అలసటగా ఉన్నప్పుడు టీ తాగడం అలవాటుగా ఉంటుంది. టీ తాగితే చాలా వరకు రిఫ్రెషన్ అయినట్లుగా అనిపిస్తుంది. మనలో చాలా మంది టీ తాగడం ద్వారా తిరిగి ఎనర్జీ పొందినట్లు ఫీల్ పొందుతారు. హీరోయిన్ తృప్తి కూడా తన ఎనర్జీ బూస్టర్ చాయ్ బిస్కెట్ అంటూ ఈ వీడియో ద్వారా చెప్పకనే చెప్పింది. చాయ్ బిస్కెట్ ఎంతో ఇష్టంగా తింటాను అంటూ తృప్తి తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వీడియోను షేర్ చేసి అభిమానులతో పంచుకుంది. షూటింగ్ గ్యాప్ లో తృప్తి ఇలా చాయ్ బిస్కెట్ తింటూ తిరిగి ఎనర్జీని సొంతం చేసుకుని షూటింగ్లో పాల్గొంటున్నట్లుగా ఈ వీడియోని చూస్తే అర్థమవుతుంది. చాలామంది స్టార్స్ కి కూడా కాఫీ లేదా టీ ఎనర్జీ బూస్టర్ గా పనిచేస్తుందని అంటారు. బాలీవుడ్ వరుస సినిమాల్లో తృప్తి...




2017లో హిందీ చిత్రం పోస్టర్ బాయ్స్ తో బాలీవుడ్ లో అడుగుపెట్టిన తృప్తి ఆశించిన స్థాయిలో గుర్తింపుని సొంతం చేసుకోలేక పోయింది. ఆ వెంటనే లైలా మజ్ను సినిమాతో 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో ప్రధాన పాత్రలో నటించింది. ఆ సినిమా కూడా పెద్దగా గుర్తింపుని తెచ్చి పెట్టలేదు. ఒకవైపు సినిమాల్లో నటిస్తూ మరోవైపు వెబ్ సిరీస్లో నటించడం ద్వారా ఇండస్ట్రీలో కొనసాగాలని ఈమె భావించింది. ఆ సమయంలో వచ్చిన యానిమల్ సినిమా అవకాశం ఈమె కెరియర్ మలుపు తిప్పింది. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ కి జోడిగా నటించడంతో ఒకసారిగా అందరి దృష్టిని ఆకర్షించింది. పైగా సినిమాలో ఎక్కువగా రొమాంటిక్ సీన్స్ ఉన్న కారణంగా యూత్ దృష్టిని ఆకర్షించడంలో ఈ అమ్మడు సక్సెస్ అయింది. అందువల్లే బాలీవుడ్ నుంచి ఈమెకి వరసగా ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీ నుంచి కూడా ఈమెకి సినిమా అవకాశాలు వస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. స్పిరిట్ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఈమె మరిన్ని సినిమాలు చేస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. స్పిరిట్ సినిమా కోసం ఈమె భారీ పారితోషికం అందుకుంటున్నట్లు సమాచారం అందుతుంది. పాన్ ఇండియా సూపర్ స్టార్ గా దూసుకుపోతున్న ప్రభాస్ చేస్తున్న మూవీ కావడంతో స్పిరిట్ పై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా దర్శకుడు సందీప్ వంగా ఈ సినిమాను తన గత చిత్రాలకు ఏమాత్రం తగ్గకుండా తీస్తాడని నమ్మకంను ప్రేక్షకులు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి భారీ స్కేల్ ఉన్న సినిమాలో తృప్తి నటించడం ద్వారా కెరియర్లో చాలా పెద్ద మూవీగా స్పిరిట్ నిలుస్తుంది అనే విశ్వాసం ఆమె అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఏకంగా 60 లక్షలకు పైగా ఫాలోవర్స్ ని సొంతం చేసుకుంది. వారంతా ఇప్పుడు తృప్తి ని స్పిరిట్ సినిమాలో ఎలా చూస్తామా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ ప్రారంభం అయింది కనుక ఏ క్షణంలోనైనా స్పిరిట్ సినిమాలోని తృప్తి లుక్ రివీల్ అయ్యే అవకాశం ఉంది. దీపికా పదుకొనే వంటి స్టార్ హీరోయిన్ నటించాల్సిన పాత్రలో ఈమె నటిస్తున్న కారణంగా సహజంగానే కాస్త ఒత్తిడి అనేది ఉంటుంది. కాని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తన ప్రతిభతో తృప్తిని పూర్తిగా పాత్రలో లీనం అయ్యే విధంగా నటింప చేస్తాడని విశ్లేషకులు అభి ప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

బాలీవుడ్ లోనే కాకుండా ప్రస్తుతం అన్ని సినిమా ఇండస్ట్రీలో కూడా తృప్తి డిమ్రి గురించి ప్రముఖంగా వినిపిస్తోంది. రణబీర్ కపూర్ హీరోగా నటించిన యానిమల్ సినిమాలు ఈమె పోషించిన పాత్ర చిన్నదే అయినప్పటికీ చాలా పెద్ద ఇంపాక్ట్ క్రియేట్ చేసింది అనే విషయం అందరికీ తెలిసిందే. యానిమల్ సినిమా తర్వాత తృప్తి డిమ్రి ఏకంగా 10 సినిమాలను చేసింది. అందులో ఎక్కువ శాతం గ్లామర్ రోల్స్ ఉన్న విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆమె క్రేజీ ఎప్పటికప్పుడు పెరుగుతూ వచ్చింది.

# రెడ్ కలర్ చీరలో మెస్మరైజ్ చేస్తున్న సమంత!



అగ్ర కథానాయిక సమంత గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన నటనతో, అందంతో ఎంతోమంది స్టార్ హీరోల సరసన నటించి, భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా సినిమాల ద్వారా ఎంత క్రేజ్ అయితే అందుకుందో.. వ్యక్తిగతంగా అన్నే విమర్శలు కూడా ఎదుర్కొంది ఈ ముద్దుగుమ్మ. మొదట్లో ప్రముఖ హీరో సిద్ధార్థ్ తో ప్రేమాయణం నడిపిన ఈమె.. ఆ ప్రేమ కొంతకాలం కూడా నిలవలేకపోయింది. ఆ తర్వాత తన తొలి తెలుగు చిత్రం ఏ మాయ చేసావే సినిమాలో హీరోగా నటించిన అక్కినేని వారసుడు నాగచైతన్యతో ప్రేమలో పడింది. దాదాపు ఏడేళ్ల పాటు ప్రేమించుకున్న ఈ జంట పెద్దలను ఒప్పించి మరీ క్రిస్టియన్ , హిందూ సాంప్రదాయ పద్ధతుల్లో వివాహం చేసుకున్నారు. వివాహం తర్వాత మజిలీ అంటూ పలు చిత్రాలలో నటించిన ఈ జంట కలిసి పలు కమర్షియల్ యాడ్స్ లో కూడా నటించారు. ఇక వైవాహిక జీవితంలో అన్యోన్యంగా ఉన్న ఈ జంట అనూహ్యంగా విడాకులు ప్రకటించింది. ముఖ్యంగా నాలుగు ఏళ్లకు విడాకులు ప్రకటించడంతో అభిమానులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద సెలబ్రిటీలు కూడా వీళ్లను కలిపే ప్రయత్నం చేసినా కుదరలేదు. తర్వాత మయోసైటీస్ వ్యాధి బారిన పడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈమె.. ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో ప్రేమలో పడి, ఎట్టకేలకు డిసెంబర్ 1న కోయంబత్తూర్ లోని ఈషా యోగ సెంటర్ సమీపంలో ఉన్న లింగ భైరవి సన్నిధిలో భూత శుద్ధి పద్ధతిలో రెండవ వివాహం చేసుకుంది. ఈ వివాహాన్ని సమంత అధికారికంగా ప్రకటిస్తూ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా కొన్ని ఫోటోలను కూడా పంచుకుంది. ఇకపోతే ఈరోజు ఆమె స్నేహితురాలు సమంత పెళ్లి వేడుకలకు సంబంధించి..ఎవరూ చూడని కొన్ని ఫోటోలను పంచుకున్నారు. ముఖ్యంగా అందులో సమంత ఎరుపు రంగు చీర కట్టుకొని చాలా క్యాజువల్ లుక్ లో అందంగా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. రెడ్ కలర్ చీర కట్టుకున్న ఈమె దీనికి కాంబినేషన్లో రెడ్ కలర్ బ్లౌజ్ తో తన మేకవర్ను ఫుల్ ఫిల్ చేసింది. ముఖ్యంగా జుట్టును బన్ రూపంలో ముడిపెట్టి.. చుట్టూ పూలు పెట్టి చాలా సాంప్రదాయంగా కనిపించింది. ఎరుపు రంగు చీరలో అందరి హృదయాలను దోచుకుంది సమంతా అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలు చూసి కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం సమంత కు సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. సమంత విషయానికి వస్తే.. ఒకవైపు హీరోయిన్గా చేస్తూనే మరొకవైపు నిర్మాతగా కూడా తన కెరీర్ ను మొదలుపెట్టింది. ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించిన ఈమె శుభం అనే సినిమాను నిర్మించి, మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో మాయ అనే ఒక చిన్న క్యారెక్టర్ లో నటించి ఆకట్టుకుంది. ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో మా ఇంటి బంగారం అనే సినిమా చేస్తోంది. యాక్షన్ పర్ఫామెన్స్ బేస్డ్ గా వస్తున్న ఈ సినిమాపై ఇప్పుడు సమంత అంచనాలు పెట్టుకున్న విషయం తెలిసిందే. అలాగే బాలీవుడ్లో తన భర్త ప్రముఖ డైరెక్టర్ రాజ్ నిడిమోరు దర్శకత్వంలో వస్తున్న రక్త బ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ లో కూడా నటిస్తోంది.



# "ఆపిల్ పండు చెట్టుకు మరీ దూరంగా పడదు"..

## పూజా హెగ్డే ఆసక్తికర పోస్ట్

తల్లిదండ్రులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన పూజా హెగ్డే


సోషల్ మీడియాలో చిన్ననాటి త్రోబ్యాక్ ఫొటో షేర్ చేసిన నటి

తల్లిదండ్రుల అలవాట్లు తనకూ వచ్చాయంటూ ఆసక్తికర క్యాప్షన్

దళపతి విజయ్ సరసన జన నాయగన్ చిత్రంలో హీరోయిన్


డేవిడ్ ధావన్ దర్శకత్వంలో మరో భారీ హిందీ ప్రాజెక్ట్

ప్రముఖ సినీ తార పూజా హెగ్డే సోషల్ మీడియా వేదికగా తన తల్లిదండ్రులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఒక ఆసక్తికరమైన 'త్రోబ్యాక్' ఫొటోను పంచుకున్నారు. అందులో పూజా తల్లిదండ్రులు ఒకే గ్లాసులో నుంచి రెండు స్ట్రాలతో జ్యూస్ తాగుతుండగా, చిన్నారి పూజా కూడా స్టైల్ గా అలాగే తాగుతూ కనిపించారు. ఈ ఫొటోను షేర్ చేస్తూ.. "ఆపిల్ పండు చెట్టుకు మరీ దూరంగా పడదు (పిల్లలకు తల్లిదండ్రుల పోలికలే వస్తాయి)" అనే అర్థం వచ్చేలా క్యాప్షన్ ఇచ్చారు. "హ్యాపీ యానివర్సరీ మామ్ అండ్ డాడ్.. లవ్ యూ ఆల్" అంటూ రెడ్ హార్ట్ ఎమోజీని జతచేశారు. కాగా, పూజా తండ్రి మంజునాథ్ హెగ్డే క్రిమినల్ లాయర్ కాగా, తల్లి లతా హెగ్డే ఇమ్యూనాలజిస్ట్ మరియు వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు. ఆమె సోదరుడు రిషబ్ ఆర్థోపెడిక్ సర్జన్‌గా పనిచేస్తున్నారు. ఇక తన వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకునే పూజా.. తాను తిరిగి షూటింగ్ మోడ్‌లోకి వచ్చినట్లు తెలిపారు. వెకేషన్ ముగించుకుని తిరిగొచ్చిన ఆమె, వ్యానిటీ వ్యాన్ నుంచి మిర్రర్ సెల్ఫీని పోస్ట్ చేస్తూ "బ్యాక్ హోమ్ అండ్ బ్యాక్ టు షూట్" అని పేర్కొన్నారు. అయితే ఏ సినిమా షూటింగ్ అనేది మాత్రం వెల్లడించలేదు. సినిమాల విషయానికి వస్తే.. పూజా హెగ్డే దళపతి విజయ్ సరసన 'జన నాయగన్' చిత్రంలో నటించారు. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం విజయ్ చివరి సినిమాగా భావిస్తున్నారు. అలాగే బాలీవుడ్ దర్శకుడు డేవిడ్ ధావన్ రూపొందిస్తున్న రొమాంటిక్ కామెడీ 'హై జవాని తో ఇష్క్ హోనా హై' చిత్రంలో వరుణ్ ధావన్ సరసన నటిస్తున్నారు. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్, మౌని రాయ్, శ్రీలీల వంటి భారీ తారాగణం నటిస్తోంది.



# అందాలతో ఆకట్టుకుంటున్న చికిరి.. రాత్రి వేళల్లో!





: ఈమధ్య కాలంలో హీరోయిన్లు గ్లామర్ తో అభిమానులను కట్టిపడేయడమే కాకుండా తమ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా పలు విషయాలను అభిమా నులతో పంచుకుంటూ ఆకట్టు కుం టున్నారు. అంతేకాదు అప్పుడప్పుడు తమ పాత్రలను ఇలా సోషల్ మీడియా ద్వారానే రివీల్ చేస్తూ ఫాలోవర్స్ ను పెంచు కుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా అందాల తార అతిలోకసుందరి కూతురు నయా అతిలోక సుందరి జాన్వీ కపూర్ సోషల్ మీడియాను ఏ రేంజ్ లో ఉపయోగి స్తోందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముఖ్యంగా గ్లామర్ తో ఫాలోవర్స్ ను పెంచుకోవడమే కాకుండా తన సినిమా ప్రమోషనల్ కార్యక్రమాలకు సంబంధించిన ప్రతి విషయాన్ని కూడా అభిమానులతో పంచుకోవడానికి సోషల్ మీడియాను అధికంగా ఉపయోగిస్తోంది. మొన్నటి వరకు పరమ్ సుందరి, సన్నీ సంస్కారీకి తులసి కుమారి వంటి చిత్రాలను సోషల్ మీడియా ద్వారా జోరుగా ప్రమోట్ చేసిన ఈమె.. అప్పుడే పెద్ది సినిమాని కూడా ప్రమోట్ చేయడం మొదలుపెట్టింది అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. విషయంలోకి వెళ్తే.. ప్రస్తుతం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్గా నటిస్తున్న చిత్రం పెద్ది. వచ్చే ఏడాది రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇకపోతే భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేయడానికి మేకర్స్ ఇప్పటి నుంచే అప్డేట్స్ వదులుతున్న విషయం తెలిసిందే . అందులో భాగంగానే జాన్వి కపూర్ పై రాసిన "చికిరి చికిరి" అనే పాటను విడుదల చేశారు.. నిజానికి లిరికల్ సాంగ్ విడుదల చేస్తారన్నారు కానీ ఏకంగా వీడియో సాంగ్ ని రిలీజ్ చేసేసరికి అభిమానుల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు. ఇందులో తన అందాలతో ఆకట్టుకుంది జాన్వి కపూర్..ఇదిలా ఉండగా ఇప్పుడు తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను షేర్ చేస్తూ.." మీ చికిరి" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోల విషయానికి వస్తే.. గోల్డెన్ గ్లిట్టర్ కలిగిన వన్ స్లీవ్ లెస్ హ్యాండ్ కలిగిన లెహంగా ధరించిన ఈమె రాత్రి వేళల్లో ఈ గ్లిట్టర్ వెలుగుల్లో తన అందాన్ని మరింత రెట్టింపు చేసుకుంది. అంతేకాదు మరికొన్ని ఫోటోలలో రెడ్ అండ్ క్రీం కలర్ కాంబినేషన్ లో ఉన్న హెవీ ఎంబ్రాయిడరీ శారీ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా బ్లౌజ్ ను ప్రత్యేకంగా డిజైన్ చేయించుకున్న జాన్వీ.. అందమైన ఆభరణాలు ధరించి మరీ తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసింది. ప్రస్తుతం జాన్వీ కపూర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు. ఏది ఏమైనా తన అందంతో ఆకట్టుకుంటున్న జాన్వీ కపూర్ పెద్ది సినిమాతో సక్సెస్ అందుకోవాలని అభిమానులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

# సూర్య-వెంకీ అట్లూరి చిత్రానికి టైటిల్ ఖరారు..

ఆకట్టుకుంటున్న ఫస్ట్ లుక్

మూవీ టైటిల్‌గా 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. ఫస్ట్ లుక్ విడుదల

చిన్నారిని ఎత్తుకున్న సూర్య.. ఆకట్టుకుంటున్న ఎమోషనల్ లుక్

హీరోయిన్‌గా 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు

ఈ ఏడాది జులైలో సినిమా విడుదల చేసేందుకు సన్నాహాలు




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రానికి సంబంధించిన కీలక అప్డేట్ వచ్చేసింది. సూర్య 46వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'విశ్వనాథ్ అండ్ సన్స్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం అధికారికంగా విడుదల చేసింది. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో సూర్య కళ్లద్దాలు ధరించి, ఓ చిన్నారిని ఎత్తుకుని ఎంతో ప్రేమగా కనిపిస్తున్నారు. బాధ్యతాయుతమైన తండ్రి పాత్రలో ఆయన లుక్ పరిపక్వంగా, భావోద్వేగభరితంగా ఉంది. సింపుల్‌గా ఉన్నప్పటికీ ఎమోషనల్ టచ్‌తో ఉన్న ఈ పోస్టర్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ లుక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఈ మూవీలో 'ప్రేమలు' చిత్రంతో పాప్యులర్ అయిన మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే, ఈ ప్రాజెక్ట్‌లో రాధికా శరత్ కుమార్, రవీనా టాండన్, భవాని శ్రే వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కుటుంబ నేపథ్యం, బలమైన భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలు కలగలిపి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. 'లక్కీ భాస్కర్' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తుండటంతో ఈ సినిమాపై తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని జులైలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .